


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com




గురువారం | 9 మే 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 194
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ పాడ్యమి ఉ.7.13, కృత్తిక మ.1.07, వ్యర్జం రా.1.34 నుంచి 3.06 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.9.47 నుంచి 10.38 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.46 వరకు

# వైసీపీకి కౌంట్‌డౌన్ స్టార్ట్





● ఆంధ్రప్రదేశ్ వికాసమే నా లక్ష్యం ● పీలేరు నియోజకవర్గం కలికిరిలో కూటమి సభ ● డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటన ● ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని వెల్లడి ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

ఆంధ్రప్రదేశ్ వికాసమే తన లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. అనేక ఖనిజాలు, దేవాలయాలు కలిగిన నేల రాయలసీమ.. ఈ ప్రాంతంలో చైతన్యవంతులైన యువత ఉందన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు లేవు, యువత ఉపాధి కోసం వలస వెళ్తున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. నమ్మి అధికారంలోకి తెచ్చిన ప్రజలను వైకాపా మోసం చేసింది. ఐదేళ్లుగా ఏపీలో అభివృాఎద్ధి లేదు. పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం కోసం వైకాపా పనిచేసింది. వైకాపా ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. పుంగనూరులో ఐదేళ్లుగా రౌడీ రాజ్యం నడుస్తోంది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అన్ని మాఫియాలకు పక్కా ట్రీట్‌మెంట్ ఇస్తాం. ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జలజీవన్ మిషన్‌కు వైకాపా ప్రభుత్వం సహకారం అందించలేదు.

## 17 నుంచి విదేశీ పర్యటనకు సీఎం జగన్



2 లో

● సీబీఐ కోర్టును పర్మిషన్ కోరుతూ పిటీషన్ ● కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి కోర్టు ఆదేశాలు ● సీఎంగా నాలుగు సార్లు విదేశీ పర్యటన

వైసీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 17 నుంచి ఫ్రాన్స్ ,స్విట్జర్లాండ్ ,యూకే వెళ్లేందుకు అనుమతి కావాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. కౌంటట్ దాఖలు చేయాలని సీబీఐ ని కోర్టు ఆదేశించింది. శుక్రవారం విచారణలో జగన్ విదేశీ పర్యటనకు అనుమతిపై కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఖాళీ అవుతున్న భాగ్యనగరం

● ఎన్నికల ప్రభావం భారీగా కనిపిస్తోంది ● ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే వారితో ట్రావెలర్స్ కిటకిట ● టికెట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న ఏపి ప్రజలు

వివరాలు-3లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# రైతులు పోరాడండి!

● హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవండి ● ఆర్మూర్ రైతులకు రేవంత్ రెడ్డి పిలుపు ● ఆ రాష్ట్రాల రైతులు ప్రధాని మోడీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారు ● ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని ఆగ్రహం ● అర్వింద్ కూడా పసుపు బోర్డు అని చెప్పి మోసం చేశారు

పసుపు బోర్డు కోసం ఆర్మూర్ రైతులు హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్డుషోలో సీఎం మాట్లాడుతూ పంజాబ్, హర్యానా రైతులు ప్రధాని మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారన్నారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని విమర్శించారు.



6 లో

## పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి

● హైదరాబాద్ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయే ● ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొంది ● కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెల్లలో రాష్ట్రం ఆగమైంది ● మల్లన్నసాగర్ నుంచి నీళ్లు వస్తే నర్సాపూర్ బంగారు తునక అవుతుందన్న మాజీ సీఎం కేసీఆర్



6 లో

## పెత్తందారుడికి - సామాన్యుడిని మధ్య సంగ్రామం

● ఢిల్లీ నుండి గల్లీకి సూట్ కేస్ రాజాలు ● బ్యాంకులను ముంచిన సుజనా ● బ్యాంకులను ముంచిన డబ్బుకు ఇక్కడ ప్రజలు ఆశ పడరు ● నామినేషన్ వేసే కొద్ది సేపైనా ప్రజల మధ్య ఉన్నారా ● మీ మాయలమరాఠీ మాటలకు ప్రజలు లొంగరు : అసిఫ్



7 లో

## అంతా ఇంతే!



ఎన్నికల తర్వాత తెరచాటు వ్యవహారాలు నడుపుదాం సార్

## క్రిషాంక్ అరెస్టు సరికాదు

● ఈ కేసులో రేవంత్ని అరెస్టు చేయాలి ● రిమాండ్‌లో ఉన్న క్రిషాంక్‌కు కేటీఆర్ పరామర్శ ● రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపాటు ● ఫేక్ పోస్టులు పెట్టి గోబెల్స్‌ను మించినపోయారని విమర్శ

భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె క్రిషాంక్ కు కేటీఆర్ జైల్లో పరామర్శించారు. ఒకటో తేదీన ఆయనను ఓయూ సెలవులపై ఫేక్ సర్క్యులర్ ను వాట్సాప్ లో .. సోషల్ మీడియాలో వైరల్ చేశారని అరెస్టు చేశారు. అప్పట్నుంచి రిమాండ్ లో ఉన్న క్రిషాంక్ కు కేటీఆర్ బుధవారం పరామర్శించారు. ఆ తర్వాత క్రిషాంక్ సతీమణి తో కలిసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు ఈ కేసులో జైలుకు వెళ్లాల్సి ఉందన్నారు. క్రిషాంక్ సోషల్ సోషల్ మీడియాలో పోస్టు చేసినదే అసలైనదని.. రేవంత్ రెడ్డినే పేక్ సర్క్యులర్ పోస్టు చేశాడని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై నిజానిజాలు తేల్చుకునేందుకు రావాలని సవాల్ చేశారు.



6 లో

## గొడ్డలితో నరికేయండి

● మీరే సింగల్ ప్లేయర్‌గా ఆడుకోవచ్చు ● పారిపోవడానికి పాస్‌పోర్టు, మీరు రెడీ ● వరుస విమర్శలతో షర్మిల సుడిగాలి పర్యటనలు

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ కడప రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు కడప ఎంపీగా ఎవరు గెలుస్తారనేది ఆసక్తికరంగా మారింది. నామినేషన్ సమయంలో పులివెందుల వచ్చిన సీఎం జగన్, తన చెల్లి ధరించిన చీర గురించి నోరు విప్పి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో వైసీపీ వేసిన ప్లాన్ బూమరాంగ్ అయ్యింది. ఇది కరెక్టు కాదని భావించిన వైసీపీ అధిష్టానం భారతి, అవినాష్‌రెడ్డి భార్యను రంగంలోకి దించింది.



2 లో

## మహిళల్ని అగౌరవపరిచే వైసీపీని ఇంటికి పంపిద్దాం

● వైసీపీ ప్రలోభాలకు లొంగితే భవిష్యత్తు నాశనం ● సంపద సృష్టించి సంక్షేమాన్ని అందిస్తాం ● యువతకు ఉద్యోగాలు ఇవ్వడం మద్యం, గంజాయి అమ్ముకునే వాళ్ల వల్ల కాదు ● గన్నవరం వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్



2 లో



● వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఎన్నికల ప్రచారంలో వాడొద్దు ● ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశం ● షర్మిల, సునీత, బీటెక్ రవిలకు రూ.10 వేల చొప్పున జరిమానా

# కడప కోర్టులో షర్మిల, సునీతకు మరోసారి ఎదురుదెబ్బ

కడప: ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య. చిన్నాన్న వివేకాను హత్య చేసిన వారికి టికెట్లు సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారని షర్మిల , సునీత పలుమార్లు వ్యాఖ్యానించారు. నేరస్తులను అసెంబ్లీ, పార్లమెంట్ లకు పంపించవద్దంటూ సైతం ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో కడప కోర్టులో వైఎస్ షర్మిల, సునీతలకు ఎదురుదెబ్బ తగిలింది.

వివేకా కేసుపై మాట్లాడొద్దు : ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ప్రస్తావించరాదని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. బాబాయ్ వివేకా కేసుపై ప్రచారం చేయకూడదని కడప కోర్టు సునీత, షర్మిలను ఆదేశించింది. దాంతో కడప కోర్టు ఆర్డర్‌ను డిస్మిస్ చేయాలని హైకోర్టులో వివేకా కుమార్తె డాక్టర్ సునీత పిటిషన్ దాఖలు చేశారు. అప్పై సునీత పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కడప కోర్టులోనే తేల్చుకోవాలని వారికి హైకోర్టు సూచించింది. హైకోర్టు ఆదేశాల మేరకు కడప కోర్టు ఈ పిటిషన్ విచారణ చేపట్టింది. ఇరు వర్గాల వాదనలు విన్న కడప కోర్టు.. షర్మిల, సునీత దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. తప్పుడు సమాచారంతో పిటిషన్ వేశారంటూ.. షర్మిల, సునీతకు, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిలకు రూ.10 వేల జరిమానా విధించింది కడప కోర్టు. జిల్లా లీగల్ సెల్‌కు జరిమానాను కట్టాలని సూచించింది.

# వైసీపీకి కౌంట్‌డౌన్ స్టార్ట్

● ఆంధ్రప్రదేశ్ వికాసమే నా లక్ష్యం ● పీలేరు నియోజకవర్గం కలికిరిలో కూటమి సభ ● హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ ● డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటన ● ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని వెల్లడి ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



పీలేరు: ఆంధ్రప్రదేశ్ వికాసమే తన లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. అనేక ఖనిజాలు, దేవాలయాలు కలిగిన నేల రాయలసీమ.. ఈ ప్రాంతంలో చైతన్యవంతులైన యువత ఉందన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు లేవు, యువత ఉపాధి కోసం వలస వెళ్తున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. నమ్మి అధికారంలోకి తెచ్చిన ప్రజలను వైకాపా మోసం చేసింది. ఐదేళ్లుగా ఏపీలో అభివృఎద్ధి లేదు. పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం కోసం వైకాపా పనిచేసింది. వైకాపా ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. పుంగనూరులో ఐదేళ్లుగా రౌడీ రాజ్యం నడుస్తోంది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అన్ని మాఫియాలకు పక్కా ట్రీట్‌మెంట్ ఇస్తాం. ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జలజీవన్ మిషన్‌కు వైకాపా ప్రభుత్వం సహకారం అందించలేదు. ఐదేళ్లుగా రైతులు కూడా ఇబ్బందుల్లో ఉన్నారు.ఎన్డీయే ప్రభుత్వం వస్తే సాగునీటి ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తవుతాయి. ఉపాధి కోసం వలస వెళ్లేవారిని అన్నిరకాలుగా ఆదుకుంటాం. గల్ఫ్‌కు వెళ్లే భారతీయులకు ఇప్పుడు గౌరవం పెరిగింది. ఖతార్‌లో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా రప్పించాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఇలా జరిగేది కాదు. అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తామని కాంగ్రెస్ చెబుతోంది. భారత్.. విభిన్న జాతుల సమూహం అని చెబుతోంది. తెల్లవాళ్లు, నల్లవాళ్లు అనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అధికారం కోసం ఆ పార్టీ దేశాన్ని విభజించి పాలించాలని చూస్తోంది.

**దక్షిణాదిలో బుల్లెట్ ట్రైన్ నడుపుతాం..**

బుల్లెట్ ట్రైన్ కావాలా? వద్దా? దక్షిణాదిలో కూడా బుల్లెట్ రైలు కావాలని భాజపా కోరుకుంటోంది. నంద్యాల-ఎర్రకుంట్ల రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. కడప-బెంగళూరు మధ్య కొత్త రైల్వే లైన్ మంజూరైంది. కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ నిర్మాణంలో ఉంది. వచ్చే ఐదేళ్లలో మౌలిక సదుపాయాల పనులు మరింత విస్తరిస్తాం. రైతుల జీవితాన్ని ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే మార్చగలుగుతుంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తాం అని మోదీ హామీ ఇచ్చారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుతో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి భాజపా, తెదేపా, జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు

## మన ఇంటికి బాబు



అమరావతి: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తోంది. ప్రస్తుతం ఉన్న అత్యాధునిక టెక్నాలజీ సాయంతో ఓటర్లకు మరింత చేరువ అవుతోంది. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తాము అందించబోయే సంక్షేమ పథకాలు, ప్రణాళికలను వివరిస్తున్న పార్టీ.. ఇప్పుడు ఓ అడుగు ముందుకు వేసింది. ఆగ్యుమెంటెడ్ రియాల్టీ ద్వారా మన ఇంటికే తెదేపా అధినేత చంద్రబాబు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చి మాట్లాడేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను తెలుగుదేశం విడుదల చేసింది. స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్న ప్రతి ఒక్కరూ ఈ యాప్ ( )ను ఉపయోగించవచ్చు. యువత భవిష్యత్‌కు తెదేపా ఏయే ప్రణాళికలు రూపొందించింది? బీసీల కోసం ఏ పథకాలు తీసుకురాబోతున్నారు? మంగళగిరి ప్రజల కోసం లోకేష్ ఎలాంటి సదుపాయాలు కల్పించబోతున్నారు? తదితర విషయాలను నారా లోకేష్ స్వయంగా మన ముందుకు వచ్చి చెబుతున్న తీరు ఆకట్టుకుంటోంది. ఇంకెందుకు ఆలస్యం తెదేపా తీసుకొచ్చిన ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, లోకేష్ చెప్పే విషయాలనే కాదు, ఆయనతోనూ ఫొటో దిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండంటూ తెదేపా ఎక్స్ వేదికగా వివరాలను పంచుకుంది

## చంద్రబాబును కలిసి మద్దతు తెలిపిన సౌత్ ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : సౌత్ ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని హైదరా బాద్ లోని ఆయన నివాసంలో బుధవారం నాడు కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బోర్డు ప్రెసిడెంట్ రాషిద్ షరీఫ్ మాట్లాడుతూ గత 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచామని గుర్తు చేశారు. సెక్యులరిజానికి చంద్రబాబు నాయుడు ఐకాన్ గా నిలిచారని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడటంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. సామాజిక సమతుల్యాన్ని చంద్రబాబు ఎల్లప్పుడూ పాటిస్తున్నారు. ప్రజా రాజధానిగా అమరావతి నిర్మాణంతోనే అన్ని వర్గాలు అభివృఎద్ధికి సాధ్యమన్నారు. 2024 టీడీపీ మేనిఫెస్టో మైనారిటీ వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుంది. ముస్లీంల అభివృఎద్ధికి తోడ్పడే మేనిఫోస్టోని ప్రకటించిన టిడిపికి అభినందనలు తెలిపారు. లాల్ జాన్ భాషా వంటి నాయకులను రాజ్యసభకు పంపించింది తెలుగుదేశం పార్టీనే అని గుర్తు చేసుకున్నారు. దక్షిణ భారతదేశంలో ముఫ్తీలు, ఉలేమాలు, మత పెద్దలు వంటి వారితో సౌత్ ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డుకు సత్సంబంధాలున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు మా ఆర్గనైజేషన్ ద్వారా సాయశక్తుల కృఎషి చేస్తాం. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదర సోదరీమణులు అందరూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలువునిచ్చారు.

# 17 నుంచి విదేశీ పర్యటనకు సీఎం జగన్

● సీబీఐ కోర్టును పర్మిషన్ కోరుతూ పిటీషన్ ● కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి కోర్టు ఆదేశాలు ● సీఎంగా నాలుగు సార్లు విదేశీ పర్యటన



అమరావతి .. వైసీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 17 నుంచి ఫ్రాన్స్ ,స్విట్జర్లాండ్ ,యూకే వెళ్లేందుకు అనుమతి కావాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. కౌంటట్ దాఖలు చేయాలని సీబీఐ ని కోర్టు ఆదేశించింది. శుక్రవారం విచారణలో జగన్ విదేశీ పర్యటనకు అనుమతిపై కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జగన్ అక్రమాస్తుల కేసుల్లో బెయిల్ పై విడుదలైనప్పుడు ఆయన షరతుల్లో భాగంగా పాస్ పోర్టును కోర్టుకు సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ఎక్కడికైనా విదేశీ పర్యటనకు వెళ్లాలంటే ఖచ్చితంగా కోర్టు అనుమతి తీసుకుని కోర్టు దగ్గర ఉన్న పాస్ పోర్టు తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. సీఎం అయినందున ఆయనకు డిప్లమాటిక్ పాస్ పోర్ట్ ఉంటుంది. అయినప్పటికీ కోర్టు షరతుల్ని పాటించాల్సి ఉన్నందన విదేశాలకు వెళ్లే ముందు కోర్టు పర్మిషన్ తీసుకుంటారు.

సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నాలుగు సార్లు విదేశీ పర్యటనకు వెళ్లారు. మొదటగా ఇజ్రాయెల్ జెరూసలెం పర్యటనకు వెళ్లారు. తర్వాత అమెరికా పర్యటనకు వెళ్లారు. అమెరికాలోని ఆ కాలేజీలో కుమార్తెను జాయిన్ చేశారు. ఆ తర్వాత ఒక సంవత్సరం ఫ్యామిలీతో పాటు దావోస్ వెళ్లారు. పెట్టుబడుల సదస్సులో పాల్గొని .. అటు నుంచి విహారయాత్రను పూర్తి చేసుకుని తిరిగి వచ్చారు. మరోసారి లండన్ పర్యటనకు వెళ్లారు. ఆయన లండన్ లో ఉన్నప్పుడే చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఇలా ఎప్పుడు విదేశీ పర్యటనకు వెళ్లినా పాస్ పోర్టును కోర్టు పర్మిషన్ తో తీసుకుని వెళ్తారు. మళ్లీ తిరిగి వచ్చిన తర్వాత కోర్టులో డిపాజిట్ చేస్తారు. మే పదమూడో తేదీన ఏపీలో పోలింగ్ ముగిసిపోతుంది. కౌంటింగ్ జూన్ నాలుగో తేదీన జరుగుతుంది. ఈ లోపు ఇరవై రోజుల వరకూ సమయం ఉంది. అందుకే గత నెలన్నర రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం, ఎన్నికల వ్యూహాల నుంచి విశ్రాంతి తీసుకుని కుటుంబంతో గడపాలని జగన్ అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. సీఎం జగన్ ఇద్దరు కుమార్తెలు లండన్ లో నివాసం ఉంటారు. అక్కడే చదువుకుంటున్నట్లుగా తెలుస్తోంది. విహారయాత్రకు ఎప్పుడు వెళ్లినా జగన్ కుటుంబం యూరప్ కు ఎక్కువగా వెళ్తుంది. అధ్యాత్మక టూర్ అయితే జెరూసలెం వెళ్తారు.

# మహిళల్ని అగౌరవపరిచే వైసీపీని ఇంటికి పంపిద్దాం

● వైసీపీ ప్రలోభాలకు లొంగితే భవిష్యత్తు నాశనం ● కూటమి ప్రభుత్వంలో జోడెద్దుల్లా అభివృద్ధి, సంక్షేమం ● సంపద సృష్టించి సంక్షేమాన్ని అందిస్తాం ● యువతకు ఉద్యోగాలు ఇవ్వడం మద్యం, గంజాయి అమ్ముకునే వాళ్ల వల్ల కాదు ● కూటమి ప్రభుత్వం రాగానే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ ఇస్తాం ● కూటమి అభ్యర్థులను గెలిపించండి ● గన్నవరం వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్



విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపని, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వని, నిండు శాసనసభలో ఆడబిడ్డలను అగౌరపరిచిన, రైతులకు సాగు, ప్రజలకు తాగు నీరు అందించలేని వైసీపీ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోతోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రకృఎతి వనరులైన ఇసుక, మట్టి, గనులను ఇష్టానుసారం దోచుకున్నారని, గతంలో రూ.1800 ఉన్న ఇసుకను రూ.5 వేలుకు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక అందిస్తామని, సంక్షేమం, అభివృఎద్ధిని జోడెద్దుల్లా పరిగెట్టిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం గన్నవరం నియోజకవర్గం హనుమాన్ జంక్షన్ లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇంకా ఎన్నికలకు నాలుగు రోజులే సమయం ఉంది. మన భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఎన్నికలు ఇవి. ప్రతి ఒక్కరూ ఎంతో జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలి. కూటమి తరవున గన్నవరం నుంచి పోటీ చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావు, నూజివీడు నుంచి పోటీ చేస్తున్న కొలుసు పార్థసారథి, మచిలీపట్నం ఎంపీగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరి వీళ్లంతా వైసీపీ నుంచి బయటకు వచ్చిన వారు. వైసీపీలో దాస్యం చేయలేక, ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టలేక బయటకు వచ్చి కూటమి తరవున బరిలో నిలబడ్డారు. వారిని గెలిపించే బాధ్యత మనదే అన్నారు.

**వంశీకి ఓటు వేస్తే ఆడబిడ్డలను అగౌరవపరిచినట్లే**

2014లో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలకు మద్దతుగా నిలబడ్డాను. ఆ సమయంలో వల్లభనేని వంశీకి మద్దతుగా ప్రచారం చేశాను. ఆ సమయంలో ఆయన నాతో ఒక మాట చెప్పాడు. మీరు చెప్పడం వల్లే ఎప్పుడు నాకు ఓటు వేయని కొన్ని ప్రాంతాల్లో ఓట్లు పడ్డాయని చెప్పారు. ఆయన వివేకం ఉన్న నాయకుడు, ప్రజలకు మంచి చేస్తాడని భావించి ఆ రోజు అండగా నిలబడ్డాను. కానీ ఆయన ఓట్లు వేసిన ప్రజలను మోసం చేసి వైసీపీలో చేరాడు. రాజకీయాల్లో విభేదాలు సహజం. పాలసీలపరంగా అభిప్రాయభేదాలు ఉండొచ్చు. నేను కూడా చంద్రబాబుతో పాలసీలపరంగా విభేదించాను. అంతే తప్ప వ్యక్తిగత దూషణలకు ఏనాడు పాల్పడలేదు. ఇంట్లో ఆడవాళ్లను అగౌరవపరిచేలా మాట్లాడలేదు. వంశీ మాత్రం ఎన్టీఆర్ కుమార్తె, చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని తూలనాడటం బాధనిపించింది. జగన్ తో నాకు, చంద్రబాబుకి రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. ఏనాడు కూడా మేము భారతి ని ఒక్క మాట అనలేదు. జనసేన మద్దతుదారులకు ఒకటే విన్నవిస్తున్నాను. వంశీకి ఓటు వేస్తే ఆడబిడ్డలను అగౌరపరిచే వ్యక్తికి మద్దతు తెలిపినట్లే. ఆడబిడ్డలను అగౌరపరిచే నైజం ఉన్నవాళ్లు గెలిస్తే రేపు మన ఇంట్లో ఆడబిడ్డలను కూడా ఇలానే దూషిస్తారు. ఎమ్మెల్యే ఓటు నాకు వేసి ఎంపీ ఓటు ఎవరికైనా వేసుకోండని వంశీ ఓటర్లకు చెబుతున్నట్లు నా దృఎష్టికి వచ్చింది. ఆయన ప్రలోభాలకు, ఆయన ఇచ్చిన రూ.2 వేలకు మనం లొంగిపోతే మన భవిష్యత్తును మనం నాశనం చేసుకున్నట్లే. ఈ ఎన్నికల్లో సరైన వ్యక్తిని ఎన్నుకోవడం చాలా అవసరం. వంశీలా యార్లగడ్డ వెంకట్రావుకి బూతులు తిట్టడం రాదు. సంస్కారం ఉన్న వ్యక్తి. రాజకీయాలను రాజకీయాలుగానే చూస్తాడు తప్ప బూతులు తిడుతూ నీచంగా మాట్లాడడు. గత ఎన్నికల్లో కేవలం అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు. అయినా ఎక్కడికి పారిపోలేదు. ఓట్లు వేసిన ప్రజల కోసం నిలబడే ఉన్నాడు. ఇలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే మన భవిష్యత్తు బాగుంటుంది.

**పోలవరం కుడి కెనాల్ ను ఏలూరు కెనాల్ తో అనుసంధానం చేస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బందరుపోర్టును సకాలంలో పూర్తి చేస్తాం. గన్నవరం ఎయిర్ పోర్టు కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేస్తాం. మచిలీపట్నం-కల్లూరు బైపాస్ రోడ్డును నిర్మిస్తాం. బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్ గా అభివృఎద్ధి చేసి రూ. 12 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. మల్లవల్లి రైతులకు అండగా ఉండటంతో పాటు మల్లవల్లి ఎస్ఈజెడ్ లో పూర్తిస్థాయిలో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. ఇండస్ట్రియల్ పార్క్ ఏ ఉద్దేశంతో ఏర్పడిందో దానిని నెరవేరుస్తాం. నియోజక వర్గంలో రెండు అండర్ పాస్ లు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. వాటి నిర్మాణానికి బాధ్యత తీసుకుంటాం. చితలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. పామాయిల్ పంటకు రాయితీలు కల్పిస్తాం. రామవరప్పాడు ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. కేసరపల్లి బ్రిడ్జ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కెనాల్ ను ఏలూరు కెనాల్ తో అనుసంధానం చేసి సాగు, తాగు నీటి కష్టాలు తీరుస్తాం.

**మద్యం, గంజాయి అమ్మేవాడు ఉద్యోగాలు ఇస్తాడా..?**

మాట్లాడితే క్లాస్ వార్... క్లాస్ వార్ అని కథలు చెప్పే జగన్ అధికారంలోకి రాగానే ఒక్క మద్యం అమ్మకాల్లోనే రూ.41 వేల కోట్లు దోచేశాడు. ఇసుకలో మరో రూ. 40 వేల కోట్లు దోచుకున్నాడు. రూ. 450 కోట్ల భవననిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పక్కదారి పట్టించాడు. మద్యం, గంజాయి అమ్మే ఇలాంటి వ్యక్తి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించగలడా..? బాధ్యతగా ఉండే వాడు అయితేనే యువతకు న్యాయం చేయగలడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాం. పోలీస్ వ్యవస్థలో ఖాళీలను భర్తీ చేస్తాం. సీపీఎస్ కు ఏడాదిలోగా పరిష్కారం చూపిస్తాం. భవన నిర్మాణ కార్మికులతో పాటు ముఠా కూలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. తాత్కాలికమైన ప్రలోభాలకు, వైసీపీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఓటు వేస్తే మన భవిష్యత్తను మనమే నాశనం చేసుకున్నట్లే. ఈ ఎన్నికల్లో ధర్మందే విజయం. పొత్తుదే గెలుపు...కూటమిదే పీఠం అన్నారు.

**వైసీపీకి ఓటు వేస్తే మన ధర్మాన్ని మనమే అవమానించినట్లు**

విజయవాడ కనకదుర్గమ్మ రథానికి ఉండే వెండి సింహాలు మాయమైతే వైసీపీ నాయకులు ఏం మాట్లాడారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. ఆ వెండి సింహాలతో మేడలు, మిద్దెలు కట్టుకుంటారా అని హేళనగా మాట్లాడారు. కాల్ మనీ కేసులో పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన వ్యక్తికి దుర్గ గుడి ఛైర్మన్ పదవి ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్లు ముద్రించి డబ్బులు దోచేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో దాదావు 200 పైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. దేవతామూర్తుల విగ్రహాలను అపవిత్రం చేశారు. ఒక్కరంటే ఒక్కరిని కూడా వైసీపీ ప్రభుత్వం పట్టుకోలేదు.

## సున్నిత పరిపాలనే లక్ష్యం




అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : బిజెపి రాక్షస పాలన చర నుండి రక్షించి సున్నిత పరిపాలనే లక్ష్యంగా కాంగ్రెస్, ఇండియా కూటమి ఉందని కాంగ్రెస్ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో భార్గవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కేజీ నుండి పిజి వరకు, యువత ఉపాధి కొరకు కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టో ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు. బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కూటమి సభ్యులు నమో నమో అంటూ భజనపరులుగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్రంలో వున్న ప్రత్యేక పరిస్థితులలో విభజన చేసి, చట్టంలో ప్రత్యేక హోదా కల్పిస్తాననగా అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలగా తాత్సారం చేస్తుందన్నారు. రాముడు కి ఇళ్ళు ఎజెండాగా మత విద్వేషాలతో రాక్షస పాలన చేస్తుందని తెలిపారు. సున్నిత పరిపాలన కొరకు ఇండియా కూటమితో అధికారంలోకి వచ్చి ప్రత్యేక హోదా తో అభివృఎద్ధి సాధిస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, కాంగ్రెస్ ఉద్దేశ్యమే ప్రజా సంక్షేమమన్నారు. 10 వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జింఖానా గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా పాల్గొని ప్రసంగిస్తారని, ఈ బహిరంగ సభను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయూ సభ్యులు ఎస్ కే బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## గీత కార్మికుడైన కలవపూడి శివ



పశ్చిమగోదావరి: ఉండి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలను కలుస్తున్నారు. ప్రధానంగా రైతులు రైతు కూలీలు ఆక్వా రైతులు నిరుపేదలు మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రచారంలో తెలుసుకుంటున్నారు కలవపూడి శివ. గత 45 రోజులుగా ఉండి నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన, గల్లి గల్లిలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గెలిపించాలని కోరుతున్నారు. అయితే ఒకరోజు క్రితం ఉండి నియోజకవర్గంలోని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి ఆరా తీసి స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే ఎమ్మెల్యే గా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బుధవారం రోజు గీత కార్మికులను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలవూడి శివ నడుముకు మోకే కట్టి తాటి చెట్టు పైకి ఎక్కి ఓటర్లను ఆకర్షించడం విశేషం. నాయకుడంటే కేవలం పై పైన తిరిగి ఊకందవుడు ఉపన్యాసాలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలలో గెలుపొందిన తర్వాత తనకేమి పట్టనట్లు తిరిగే నాయకులను చూసాం. నాయకుడంటే ప్రజల్లో పుట్టి, ప్రజల్లో మెదిలి, పేదవాడితో మమేకమై తిరిగే నాయకుడు కలవపూడి శివ అని నియోజకవర్గంలో సర్వత్ర చర్చ ప్రారంభమైంది మధ్యతరగతి ప్రజలతోపాటు నిరుపేదలు కలవపూడి శివ ప్రచారానికి స్వచ్ఛందంగా ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివకు మద్దతు తెలపడం విశేషం.

# గొడ్డలితో నరికేయండి

● మీరే సింగల్ ప్లేయర్‌గా ఆడుకోవచ్చు ● పారిపోవడానికి పాస్‌పోర్టు, మీరు రెడీ ● వరుస విమర్శలతో షర్మిల సుడిగాలి పర్యటనలు



కడప .. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ కడప రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు కడప ఎంపీగా ఎవరు గెలుస్తారనేది ఆసక్తికరంగా మారింది. నామినేషన్ సమయంలో పులివెందుల వచ్చిన సీఎం జగన్, తన చెల్లి ధరించిన చీర గురించి నోరు విప్పి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో వైసీపీ వేసిన ప్లాన్ బూమరాంగ్ అయ్యింది. ఇది కరెక్టు కాదని భావించిన వైసీపీ అధిష్టానం భారతి, అవినాష్‌రెడ్డి భార్యను రంగంలోకి దించింది. దీంతో కడప రాజకీయాలు ఉత్కంఠ రేవుతున్నాయి. వైసీపీ తరవున పులివెందులతోపాటు మిగత నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు వైఎస్ భారతి. పరిస్థితి గమనించిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల రెండోసారి జిల్లా అంతటా పర్యటిస్తున్నారు. ఇందుకోసం కడప కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మకాం వేశారు. దీంతో వదిన-మరదలు మధ్య ప్రచారంలో తారాస్థాయికి చేరింది. ఇటీవల ప్రచారంలో భారతి చేసిన కామెంట్స్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు వైఎస్ షర్మిల. భారతి స్ట్రాటజీ ఇదేనా అంటూ ప్రశ్నించారు ఏపీ కాంగ్రెస్ చీఫ్. గొడ్డలితో మిగతావాళ్లను నరికేయండి.. అప్పుడు మీరే సింగల్ ప్లేయర్‌గా ఉంటారని వ్యాఖ్యానించారు. మాకు పార్టీ ఉందని, కేడర్, బూత్ లెవల్ ఏజెంట్లు ఉన్నారన్న వ్యాఖ్యలపై ఈ స్థాయిలో రియాక్ట్ అయ్యారు. అద్భుతాలు చేసేది దేవుడని, ఇలాంటి వారికి దేవుడు సహాయం చేయరన్నారామె. వైఎస్ షర్మిల మరో బాంబు పేల్చారు. అవినాష్‌రెడ్డి విదేశాలకు పారిపోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆరోపణలు గుప్పించారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతోనే కడప వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి ఊరు దాటి వెళ్లేందుకు పాస్‌పోర్టును సిద్ధం చేసుకున్నారన్నారు. ఈసారి కడప ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఎంపీని కలవడానికి వైఎస్సార్ బిడ్డకు ఓటు వేయాలని లేదంటే జైలుకి వెళ్లి కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటు వేయాలన్నారు. మంగళవారం రాత్ర విశాఖ జిల్లా గాజవాక రోడ్ షోలో సీఎం జగన్ చేసిన కామెంట్స్‌పై రియాక్ట్ అయ్యారు ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి గనులను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత సీఎంకు లేదా అని ప్రశ్నించారు. వైసీపీ గెలిస్తే ఈసారి స్టీల్‌ప్లాంట్ అమ్ముడు పోవడం ఖాయమన్నారు. 1000 రోజులకు పైగానే కార్మికులు ధర్నాలు చేస్తున్నారని, ఈ విషయం జగన్‌కు తెలీనట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

వైఎస్సార్ 42 ప్రాజెక్టులను డ్రీమ్‌గా పెట్టుకున్నారని, వాటిని నవరత్నాల్లో పెట్టి ఏం చేశారని ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు ఏపీ కాంగ్రెస్ చీఫ్. మొత్తానికి వైఎస్ షర్మిల అటు కడప వైపు కాదు.. ఇటు జగన్ ప్రతీ రోజూ చేస్తున్న వ్యాఖ్యలపైనా కౌంటర్ల మీద కౌంటర్లు ఇస్తున్నారు. రానున్న రోజుల్లో మాటలయద్ధం తారాస్థాయికి చేరడం ఖాయమంటున్నారు.

## ఫ్యాన్ ప్రభంజనానికి కూటమి గల్లంతు : మంత్రి ఆర్కే రోజా



● తడుకుపేట, ముడిపల్లి, మేళపట్టు పంచాయతీల్లో జోరుగా ఎన్నికల ప్రచారం ● రెట్టింపు అభిమానంతో ఆహ్వానించిన ప్రజలు

నగరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఫ్యాన్ ప్రభంజనానికి కూటమి గల్లంతు కావడం కాయమని మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం రూరల్ మండలం తడుకుపేట, ముడిపల్లి, మేళపట్టు పంచాయతీల్లో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి పంచాయతీలోను ఆమెకు అపూర్వ స్వాగతం లభించింది. హారతులు పట్టి మహిళలు ఆహ్వానించారు. పూలదండలతోను, దుస్సాలువలతోను సత్కరించారు. ఆప్యాయతతో పలకరించారు రెట్టింపు అభిమానాన్ని ప్రదర్శించారు. మంత్రి వారికి తాను చేసిన అభివృఎద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. 35 యేళ్లలో ఎవరూ చేయనటువంటి అభివృఎద్ధిని తాను చేశానని గర్వంగా చెబుతున్నానన్నారు. అభివృఎద్ధి, సంక్షేమం అందించా, పలు సేవాకార్యక్రమాలు చేశా, నేరచరిత లేకుండా, ఎలాంటా గొడవలు లేకుండా నియోజకవర్గాన్ని ప్రశాతంగా ఉంచి విధులు నిర్వహించా అందుకే ధైర్యంగా అడుగుతున్నా నాకు ఓటెయ్యండి. నాకు మాత్రమే ఓటెయ్యండి అన్నారు. ఈ మాటలను జనం ఉత్సాహపూరితంగా చేతులెత్తి తమ సంకేతాన్ని ప్రదర్శించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం అందిందని, సంక్షేమం అందుకున్నవారు తమ విశ్వసనీయత చాటుతూ అలాంటి ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనానికి కూటమి పార్టీలు గల్లంతు కావడం కాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఎన్డిఏ భారీ రోడ్ షో

● నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండా ఈసీ ఆదేశాలు ● రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, విద్యా దీవెన నిధుల విడుదలకు సిఎస్ వినతి ● తిరస్కరించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ● హైకోర్టును ఆశ్రయించిన పలువురు లబ్ధిదారులు ● అత్యవసర పిటిషన్‌పై ధర్మాసనం విచారణ ● పోలింగ్ ముగిసిన తరువాత ఇవ్వాలని సీఈసీ ఆదేశించిందన్న ఎస్ఈసీ ● మార్చిలోనే సీఎం జగన్ బటన్లు నొక్కినా నేటికీ అందలేదని ఆరోపణలు



విజయవాడ ... విజయవాడలో ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో ప్రధానితో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కూటమి రోడ్ షో కు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. వేలాదిగా తరలివచ్చిన జనం రోడ్ షోలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. ఏపీలో కూటమి గెలుపే లక్ష్యంగా మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ఇంకా మూడు రోజుల సమయమే ఉండటంతో బరిలో నిలిచిన అభ్యర్థుల తరవున పార్టీల అధినేతలు, ముఖ్యనేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ కూటమి తరవున రంగంలో దిగిన మోదీ విజయవాడలో రోడ్ షో నిర్వహించారు. ఇందిరా గాంధీ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు మోదీ రోడ్ షో కొనసాగింది. 1.5 కిలో మీటర్ల మేర కొనసాగిన ఈ రోడ్ షోలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. 5 వేల మంది పోలీసులతో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రోడ్ షో కోసం నగరంలో అధికారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేశారు

కాగా, ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ పాల్గొన్న రోడ్ షోకు విశేష స్పందన లభించింది. అంచనాలకు మించి సక్సెస్ అయ్యిందన్న ఆనందం కూటమి నేతల్లో వెల్లివిరిసింది. ఈ రోడ్ షోతో ఏపీలో ప్రధాని ఎన్నికల ప్రచారం ముగిసినట్టయింది. రాష్ట్రంలో మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఒకే రోజున లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో దొంగలు పడ్డారని, ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంగా వుండాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళవారం జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి ఆయన తిరుపతిలో రోడ్‌షో నిర్వహించారు. నగరంలోని నాలుగు కాళ్ళమండపం కూడలిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలోనే పుట్టి పెరిగానని, ఇక్కడే చదువుకున్నానని పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు.ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన నేతగా ఎదిగానన్నారు. పాలనలో నిజాయితీగా వ్యవహరించినందుకు తనపై శత్రువులు 23 క్లైమోర్ మైన్లు పేల్చారని, అయితే వెంకటేశ్వరస్వామి తనకు పునర్జన్మ ఇచ్చారనన్నారు. సీట్ల విషయంలో సామాజిక న్యాయానికి కట్టుబడి తాము కూటమి తరవున ఆరణి శ్రీనివాసులును పోటీకి నిలబెట్టామన్నారు.అదే వైసీపీ ప్రభుత్వంలో ఏం జరిగిందో ప్రజలు ఆలోచించాలన్నారు. టీటీడీ ట్రస్టు బోర్డుకు ఈ ఐదేళ్ళలో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి ఛైర్మన్లుగా పనిచేశారని, చివరికి ఈవోగా కూడా ధర్మారెడ్డి వున్నారని, ఇదేనా సామాజిక న్యాయమని ప్రశ్నించారు. మేయర్ పదవి పేరుకు బీసీ మహిళకు కేటాయించినా పెత్తనం ఎవరిదని ప్రశ్నించారు. బీసీ మేయర్ వుండగా డిప్యూటీ మేయర్ పెత్తనం చెలాయించడం వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేయడం కాదా అని నిలదీశారు.

**గంజాయి దందాలో వైసీపీ నేతలకు వాటా**

తిరుపతిలో గంజాయి దందా పెరిగిపోయిందని, అందులో కూడా వైసీపీ నేతలకు వాటా వుందని చంద్రబాబు ఆరోపించారు.ఈ పరిస్థితుల నుంచీ తిరుపతిని కాపాడేందుకు సిద్ధమా అంటూ పదేపదే నగర వాసుల్ని ప్రశ్నించి సానుకూల సమాధానాలు రాబట్టారు. తిరుపతిపై పవన్ కళ్యాణ్‌కు సెంటిమెంట్‌తో కూడిన అభిమానముందని, ప్రధాని మోదీ తిరుపతిని పవిత్రంగా భావిస్తారని చెప్పారు. తిరుపతిని పవిత్ర కేంద్రంగా నిలిపే బాధ్యత తాము ముగ్గురూ తీసుకుంటామని హామీ ఇచ్చారు.తిరుపతి ఎంపీగా బీజేపీ అభ్యర్థి వరప్రసాద్‌ను, తిరుపతి అసెంబ్లీ జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును, చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కోడి బొచ్చును కూడా నెలకు రూ.20లక్షలకు అమ్ముకునే కరుణాకర రెడ్డి కొడుకు అభినయ్ కావాలో, టీడీపీ అధినేత చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుతో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కావాలో తిరుపతి ప్రజలు ఆలోచించుకోవాలి.

2009లో చిరంజీవిని గెలిపించారు. తిరుపతిపై ఆయనకు ప్రత్యేకమైన ప్రేమాభిమానాలున్నాయి.నిర్వాసితులకు 1100 ఇళ్లు నిర్మించాలని చిరంజీవి ప్రతిపాదిస్తే 149 ఇళ్లుమాత్రమే నిర్మించారు.మిగిలినవి శ్లాబ్ వేయకుండా పక్కనపెట్టేశారు. కూటమి అధికారంలోకి రాగానే ఆ ఇళ్లకు శ్లాబ్ వేయిస్తాం.

## ఓటమి భయంతోనే బరితెగింపు



సత్తెనపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే బరితెగింపునకు దిగుతోందని, వైఎస్ ఆర్సిపి కి అనుకూలంగా ఉన్న వాతావరణాన్ని దాడులతో భయానకం చేసి మార్చాలని చూస్తోందని రాష్ట్రజలవనరుల శాఖ మంత్రి, నియోజకవర్గ అభ్యర్థి అంబటి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతల దాడులతో గాయపడి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న పార్టీ నేత కానాల పుల్లారెడ్డి, మరో ఇరువురిని ఆయన పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి శ్రేణులపై తెలుగుదేశం పార్టీ దాడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఆ పార్టీ నాయకులు ఫ్రస్టేషన్లో ఉన్నారని, ఏ విధంగానైనా అధికారంలోకి రావాలనే కుట్రతోనే దుర్మార్గాలకు తెగబడుతుందన్నారు. మాదల గ్రామంలో వైఎస్ఆర్ సీపీకి సానుభూతిపరుడైన తెలుగుదేశం పార్టీ సామాజిక వర్గానికి చెందిన ఒక వృఎద్ధుడిని ఓటు అడిగేందుకు వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులపై ప్రణాళిక బద్ధంగా, సామూహికంగా రాళ్లదాడి చేయటం దుర్మార్గమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజక వర్గంలో నేను ఏనాడూ ఇలాంటి రాజకీయ ఘర్షణలను ప్రోత్సహించలేదన్నారు. ఏ వర్గం పైన కక్ష సాధించలేదన్నారు. ప్రశాంతమైన వాతావరణ అందించానని గుర్తు చేశారు . విజ్ఞత గల ప్రజలు ఆలోచించాలన్నారు. రానున్నది వైయస్సార్సీపి ప్రభుత్వమేనని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. దాడులకు ప్రోత్సహించిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ధైర్యంగా ప్రతిపక్ష పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలని అంబటి కోరారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిలో షేక్ దమ్మాల పాటి బాజీ , సుభాని తదితరులున్నారు. పరామర్శించిన వారిలో మంత్రితోపాటు నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి , ఉప్పల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి, చిట్టా విజయ భాస్కర రెడ్డి, మాదల సైదా, స్థానిక నాయకులు ఉన్నారు.

# తండాల ప్రజలకు ప్రత్యేక స్థానం

● మహిళలను మభ్యపెట్టే హామీల కట్ట.. కూటమి మేనిఫెస్టో ● వచ్చారో లేదో డోన్‌లో ఫ్యాక్షన్ అల్లర్లు మొదలుపెట్టారు ● విస్తుగొలిపేలా పాలకొల్లు టీడీపీ ఎమ్మెల్యే ప్రచారం ● ఆడపడచులు బిందె పట్టకుండా ఇంటింటికి త్వరలోనే తాగునీరు ● ఎన్నికలవగానే కొత్తగా వచ్చినోళ్లంతా ప్యాకప్ ● ఇద్దరు 'కేకే'లు కలిసిపోవడమేనా విపక్షాలకు అభివృద్ధి? ● బూరుగులలో 20 కుటుంబాలు మీ ఫ్యాక్షన్‌తో ఊరిడిచివెళ్లింది నిజం కాదా?

**ప్యాపిలి మండలంలో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం**

నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : డోన్ నియోజకవర్గంలోని తండాల ప్రజలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. సీతమ్మతండా, బుగ్గానిపల్లె తండా, అలేబాద్ తండాల ప్రజల ప్రేమాభిమానం మాటల్లో చెప్పలేనిదన్నారు. బుధవారం ప్యాపిలి మండలంలోని బూరుగుల, వంకమిట్టపల్లె,ఎరుకలవాడ, కౌలుపల్లె, సీతమ్మతండా ప్రాంతాల్లో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూరుగుల, సీతమ్మతండా గ్రామాల్లో మంత్రి ప్రచారానికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

**ప్రజలను మభ్యపెట్టే హామీల కట్ట.. కూటమి మేనిఫెస్టో**

అమాయక మహిళలను మభ్యపెట్టేలా కూటమి మేనిఫెస్టో ఉందని ఆర్థిక మంత్రి బుగ్గన వెల్లడించారు. ఆకర్షణతో ఓటేస్తే ఆపదలో పడినట్లేనని మంత్రి అన్నారు. బుధవారం ఉదయం తాను వాట్సాప్ లో చూసిన ఓ వీడియో గురించి వంకమిట్టపల్లె ప్రజలతో పంచుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేస్తున్న ప్రచారం చూసి విస్తుపోయానన్నారు. తన జేబులో డబ్బులిస్తున్నట్లు..మహిళలందరినీ లెక్కకట్టి మీ కుటుంబానికి ఒక్కొక్కరికి కలిపి ఎంత మొత్తం వస్తుందో లెక్కకట్టి చెప్పడం చూసి తాను విస్తుపోయానన్నారు. నమ్మి ఓటేసే ప్రజలకు గెలిచాక నమ్మకద్రోహం చేసే టీడీపీ గారడీ పట్ల అప్రమత్తతతో మెలగాలన్నారు.

**ఇద్దరు 'కేకే'లు కలిసిపోవడమేనా విపక్షాలకు అభివృఎద్ధి?**

డోన్ లో అభివృఎద్ధి ఏది అని ప్రశ్నించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్, రోడ్లు, తాగు నీరు, సాగునీరు వంటి వసతులన్నీ ఏర్పాటు అభివృఎద్ధి కాదా అని ప్రశ్నించారు. రెండు వర్గాలుగా మారి అమాయకులను చంపి, సామాన్యులపై కేసులు పెట్టి తర్వాత ఇద్దరు ఒక్కటవడమా అభివృఎద్ధి? అని ప్రశ్నించారు. ఇద్దరు కేకేల ఫ్యాక్షన్ కారణంగా ఒక్క బూరుగుల గ్రామంలోనే కన్నతల్లివంటి సొంత ఊరును 20 కుటుంబాలు విడిచిపోయాయన్నారు. రాజకీయాలు చేసి అరాచకాలు సృఎష్టించి ఇప్పుడు ఇద్దరం ఒకటైపోయామని ఫోటోలు దిగడం దారుణమన్నారు. వచ్చిన కొన్నాళ్లకే డోన్ లో అల్లర్లు మొదలయ్యాయన్నారు. ఎన్నికలు పూర్తవగానే స్థానికేతరులంతా ప్యాకప్ అవుతారని మంత్రి బుగ్గన పేర్కొన్నారు.



**ఆడపడచులు బిందె పట్టకుండా ఇంటింటికి త్వరలోనే తాగునీరు**

నీటి ఎద్దడి గురించి తెలిసి ప్రభుత్వం రాగానే గోరుకల్లు నుంచి ఇంటింటికి తాగునీరిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తుది దశకు చేర్చామన్నారు. త్వరలోనే బిందెలు పట్టుకునే అవసరం లేకుండా కౌలుపల్లె, వంకమిట్టపల్లె, ఎరుకల వాడ వంటి మారుమూల గ్రామాలకు సైతం ఇంటింటికి నీరిస్తామని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ఎరుకలవాడ, వంకమిట్టపల్లెలో గ్రామస్తులు మంత్రితో ఫోటో దిగడానికి ఎగబడ్డారు. బూరుగుల, సీతమ్మ తండా గ్రామాలలో మంత్రి ప్రచార కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. తమ గ్రామాలకు రోడ్లు వేసినమంత్రి బుగ్గన రాకతో గిరిజన మహిళలు సంతోషంగా నృఎత్యాలు చేశారు.

## పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షలో
# 87.61 శాతం విద్యార్థులకు అర్హత

అమరావతి, ఏపీ బ్యూరో ప్రతినిధి : పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షలో 87.61 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి ఛైర్ పర్సన్ చదలవాడ నాగరాణి తెలిపారు. అమరావతిలోని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ కార్యాలయంలో బుధవారం ఈ ఫలితాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ మొత్తం 1,42,035 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా, 1,24,430 మంది అర్హత పొందారని తెలిపారు. బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా, 89.81 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురలో 85,561 మంది హాజరుకాగా 86.16శాతం అర్హత గడించారు. పాలిసెట్ ఉత్తీర్ణతకు కనీస అర్హత మార్కులు 120కి 30 కాగా(25శాతం), ఎస్ సి, ఎస్ టి అభ్యర్థులకు కనీస అర్హత మార్కుల నుండి మినహాయింపు ఉందని కమీషనర్ వివరించారు. అరుగురు అభ్యర్థులు 120 కి 120 సాధించి అగ్రశ్రేణిలో నిలిచారని వారందరికీ మొదటి ర్యాంకును కేటాయించామని నాగరాణి పేర్కొన్నారు. విశాఖ పట్నం జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో 87.17 శాతం అర్హత పొందగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి 70.46 శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ర్యాంకుల కేటాయింపు గురించి వివరిస్తూ సమాన మార్కులు సాధిస్తే లెక్కలులో ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థికి మెరుగైన ర్యాంకు కేటాయిస్తామన్నారు. లెక్కలలో కూడా ఒకేలా ఉంటే రసాయన శాస్త్రం, తదుపరి బౌతిక శాస్త్రం మార్కులు పరిగణనలోకి తీసకుంటామని, మూడు సబ్జెక్టులలో సమాన మార్కులు పొందితే వారికి ఒకే ర్యాంకు ఇచ్చి, అడ్మిషన్ల సమయంలో పదవతరగతి మార్కులు అధారంగా సీటు కేటాయిస్తామని నాగరాణి వివరించారు. ఆ మార్కులు సైతం ఒకేలా ఉంటే వారి పుట్టిన తేదీ అధారంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. ర్యాంకు కార్డులను వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సిలింగ్ తేదీలను త్వరలో విడుదల చేస్తామని ప్రకటించారు. 2024 2025 విద్యా సంవత్సరం జూన్ పదవ తేదీ నుండి ప్రారంభం అవుతుందని, పత్రికలలో వచ్చే కౌన్సిలింగ్ ప్రకటన పట్ల అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ తెలిపారు. 88 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో 18,141 సీట్లు, 179 ప్రవేటు పాలిటెక్నిక్ లలో 64,729 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మొత్తంగా 267 కళాశాలల్లో 32 విభాగాలలో 82,870 సీట్లలో 2, 3, 3.5 సంవత్సరాల డిప్లమో కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య శాఖ సంయిక్త సంచాలకులు వెలగా పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి. జానకి రామ్, ఉపసంచాలకులు కళ్యాణ్, విజయ బాస్కర్, నాగేశ్వరావు, సంయిక్త కార్యదర్శి జివివిఎస్ ఎన్ మూర్తి , ఉప కార్యదర్శి ఎ రవికుమార్ , కెవి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**పాలిసెట్ ర్యాంకర్లు వీరే :**

గరిష్ట మార్కులు 120 కి 120 సాధించిన చల్ల నాగ వెంకట సత్య శ్రీ వర్ధిని, పులబంధం మోహిత్ కృఎష్ణ




సాయి, జొన్నలగడ్డ యశ్వంత్ సాయి, శీలం శ్రీరామ్ భావదీప్, పోతుల జ్ఞాన హర్షిత, కుమ్మరపురుగు లోకేష్ శ్రీహర్షలకు మొదటి ర్యాంకు కేటాయించారు. 119 మార్కులు సాధించిన శీలం ఐశ్వర్య, దేవా శ్రీవేద్, గొల్ల ప్రభాస్ తేజ, కాకర్ల శ్రీ సాయినాగ్, సిరిమల్ల లక్ష్మి తనుష్క, రెడ్డి జీవన్, గుడ్డ సాహితిలకు ఏడవ ర్యాంకును కేటాయించారు.

**గత విద్యా సంవత్సరం లోనే 11,000 మందికి ఉద్యోగాలు :**

డిప్లమా పూర్తి చేసిన మరుక్షణం పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధిని చూపగలుగుతున్నామని. ఈ క్రమంలో గత విద్యా సంవత్సరంలో కోర్సు పూర్తి చేసిన వారిలో 11 వేల మందికి ఉద్యోగాలు కల్పించగలిగామని నాగరాణి తెలిపారు. ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ లు చేపట్టటంతో పాటు, నిరంతరం పరిశ్రమల యాజమాన్యాలతో సాంకేతిక విద్యా శాఖ కలిసి పనిచేస్తుందన్నారు. 36 ప్రభుత్వ పాలిటెక్నక్ లు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ పొందాయని, 84 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో వర్చువల్, డిజిటల్ తరగతి గదులు అందుబాటులో ఉన్నాయన్నారు.







## వెనక్కు తగ్గని పుతిన్

అనుకున్నదే అయింది రష్యా, ఉక్రెన్ పై దాడులు తీవ్ర తరం చేసింది. ఉక్రెన్ లో మార్పు వచ్చేంత వరకు దాడులు చేస్తూనే ఉంటాం అని పుతిన్ ప్రకటించడం కలవర పెడుతోంది. ఉక్రెన్ కు పశ్చిమ దేశాలు సహాయం చేస్తున్నా మా సమగ్రత కు, మా సార్వభౌమాధికారానికి భంగం కలిగితే ఊరుకోం అని ఉక్రెన్, దాని మిత్ర దేశాలకు గట్టి హెచ్చరిక చేశాడు. అందు నిమిత్తమే ఉక్రెన్ సమీపంలో ఆయుధ విన్యాసాలు మొదలు పెట్టాడు. అది చూసి అయినా ఉక్రెన్ వెనక్కు తగ్గుతుందని రష్యా ఆశాభావం. అణు ఆయుధాలు ఎంతటి విపత్తు తెస్తాయో రష్యాకు తెలుసు. ఉక్రెన్ చేస్తున్న ప్రతీ కార దాడులు చూసే రష్యా అణు ఆయుధాలు వాడుతోంది. దేశాల ప్రగతి అస్థిర పరచడమంటే ఇదే. మరి ఉక్రెన్ ఏ పద్ధతి చేపడుతుందో, ఎలా దీన్ని ఎదుర్కోవాలో ఆలోచనలో పడినట్లయింది. ఉక్రెన్ ముఖ్యంగా అమెరికా ఏది చెబితే అది చేసే విధంగా ఉంది. అందు కోసమే వేచి చూస్తోంది.రష్యా అణు ఆయుధాలు వాడితే, ఉక్రెన్ మిత్ర దేశాలు కూడ వాడితే పెను నష్టం ఉంటుంది. అందు కోసం ఉక్రెన్ ఓ అడుగు ముందుకు వేసి అణు ఆయుధాలు వాడకుండా ఉండటమే శ్రేయస్కరమని మిత్ర దేశాలకు చెప్పాలి.రష్యా మాత్రం అణు ఆయుధాల విన్యాసాలలో గగనతల, నావిక దళాలు ముమ్మరంగా పాల్గొంటాయని, నలు దిక్కులా పర్య వేక్షణ చేస్తాయని చెబుతోంది. రష్యా కు ఈ రెండిటి లోను విశేషమైన బలం ఉంది. ఇదే జరిగితే ఉక్రెన్ ఉండకపోవచ్చు. ఇక వాటి నుంచి వచ్చే వాయువులు, దట్టమైన పొగ తగిలిన, పీల్చినా అపార నష్టం వాటిల్లుతుంది. ఎక్కువగా జన నష్టం సంభవించవచ్చు.అందుకే ఉక్రెన్ ఆలోచనలో పడింది. ఉక్రెన్ కు గగన, నావిక దళ సామర్థ్యం అంతగా లేదు. అది మిత్ర దేశాలపై ఆధారపడవలసిందే. ఉక్రెన్ ప్రతి స్పందిస్తే మాత్రం పెను ప్రమాదం ఉంటుంది. ఉక్రెన్ సంక్షేమం కోసమైనా దాని మిత్ర దేశాలు అణు ఆయు ధాలు సరఫరా చేయకుంటే మేలు. అణు ఆయుధాలు ఇచ్చినాగగన తల సామర్థ్యం ఉక్రెన్ కు లేదు. అటు అణు ఆయుధాలు, ఇటు గగన, నావిక దళాలు పంపాలంటే అత్యంత వ్యయ, ప్రయాసలుతో కూడు కున్న పని. అందుకే ఉక్రెన్ ఆయా దేశాల సహాయం ఆర్జించటంలోమిన్న కుండ పోయింది. ఇప్పుడు ఉక్రెన్ మిత్ర దేశాలు అణు ఆయుధాలు ఉక్రెన్ కు అందించకుండా ఉంటే, రష్యా అణు దాడి చేయదు. ఉక్రెన్ మిత్ర దేశాల సహాయం కోరితే మాత్రం నష్టం ఉభయ దేశాలకు ఉంటుంది. ఇది జరగకూడదనే కోరుకుందాం. అణు ఆయుధాలా నిషేధ చట్టాన్ని (కంప్రెహెన్సివ్ టెస్ట్ బ్యాన్ ట్రీటి ) ఇరు దేశాలు గౌరవిస్తాయని, ఇక యుద్ధం పరిసమాప్తి అవుతుందని, దేశాలు సహకార ధోరణి కలిగి ఉంటాయని కోరుకుందాం.

## విద్యాబోధన -సాగు రెండూ ఒకలాంటివే



వ్యవసాయం మాదిరిగానే విద్యాబోధన కూడా ఒక సాగు ప్రక్రియ లాంటిది.వ్యవసాయం ద్వారా పంటలు వృద్ధి చెందితే, విద్యాబోధన ద్వారా మనుషులు అభివృద్ధి చెందుతారు. ఒక రైతు తన పొలాన్ని దున్ని, విత్తనాలు విత్తి, నీరు పోసి, పంటను పండించి, దేశానికి అందించినట్లే, ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల మనస్సులలో జిజ్ఞాసను నింపి, వారిలోని స్వాభావిక సామర్థ్యాలను వెలికితీసి, మంచి గుణాలను అందించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, దేశానికి అందిస్తాడు.ఒక రైతు పంటలను పండించడం ద్వారా సమాజానికి సేవ చేస్తాడు. అలాగే, ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో మేధస్సును, మంచి వ్యక్తిత్వాన్ని, ఆధ్యాత్మికతను మరియు వివిధ రకాల నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా సమాజానికి సేవ చేస్తాడు. రైతులు నాసిరకం విత్తనాలను పొలాల్లో నాటితే దిగుబడి తగ్గి, తీవ్ర ఆహార సంక్షోభం వస్తుంది.అదేవిధంగా, విద్యార్థులకు చిన్న వయస్సులో నీతి, నైతికతలకు సంబంధించిన బీజాలను బోధించకపోతే, భవిష్యత్తును అంధకారం చేసే అనైతిక సమాజం నిర్మితమవుతుంది.పంటలు పండడానికి అనువైన నేలను మరియు వాతావరణాన్ని ఒక రైతు ఎలా సమకూర్చుకుంటాడో అదే విధంగా,తరగతి గదిలో విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పాఠ్యాంశాలను శ్రద్ధగా అభ్యసించే ఒక చక్కటి అభ్యాస వాతావరణాన్ని ఉపాధ్యాయుడు సమకూరుస్తాడు.

విద్యార్థుల్లో మేధస్సు, నైపుణ్యం, వ్యక్తిత్వం, ఆధ్యాత్మికతలను పెంపొందించకుండా కేవలం కంఠస్థ పద్ధతి ద్వారా పరీక్షల్లో సాధించే మార్కులు వివిధ శుభ కార్యక్రమాల్లో కేవలం అలంకరణకు ఉపయోగించే పరిమళాన్ని వెదజల్లని కృత్రిమ పుష్పాలవంటివి. అంటే, కృత్రిమ పుష్పాలు, అందంగా ఉన్నప్పటికీ, సువాసన కలిగి ఉండవు. అదేవిధంగా, కేవలం కంఠస్థ పద్ధతి ద్వారా పొందిన మార్కులు, జ్ఞానం యొక్క పరిమళాన్ని కలిగి ఉండవు. విషయాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మరియు నేర్చుకున్న వాటిని అమలు చేయగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే విద్యార్థులు నిజమైన జ్ఞానాన్ని పొందగలరు. నిజమైన జ్ఞానం అనేది సహజ సిద్ధంగా సాగు చేయబడిన సువాసనలు వెదజల్లే పూల తోట లాంటిది.

ముగింపు సారాంశంగా, ఇలా మన విశ్లేషణ కొనసాగిస్తూ ఉంటే , విద్యాబోధనకు మరియు వ్యవసాయానికి మధ్య చాలా సారుప్యతలను మనం చర్చించుకోవచ్చు. ఈ రెండు వృత్తులకు అంకితభావం, సహనం మరియు వారు అభివృద్ధి పరచవలసిన పర్యావరణంపై లోతైన అవగాహన అవసరం. ఉపాధ్యాయుడు విద్యా కుసుమాలను వికసింప చేస్తే, రైతు ధాన్యాగారాలను వికసింపచేస్తాడు. ఉపాధ్యాయుడు మరియు రైతు ఇద్దరిదీ సమాజంలో చాలా బాధ్యతాయుతమైన పాత్ర.ఆరోగ్యకరమైన, విజ్ఞానవంతమైన మరియు అభివృద్ధి చెందుతున్న సమాజాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయులు మరియు రైతుల బాధ్యతాయుతమైన కృషిని మనం అందరం అభినందిద్దాం.


**ననుబోలు రాజశేఖర్,**
**8330969808**


# కాంగ్రెసుకు హామీలు కలిసి వచ్చేనా!




■ యువన్యాయం-నారీ న్యాయం-రైతు న్యాయం-శ్రామిక న్యాయం- సామాజిక న్యాయం ఐదు గ్యారెంటీలు ■ 30 లక్షల ఉద్యోగాల భర్తీకీ జాబ్ క్యాలెండర్ ■ విద్యావంతులైన యువకులకు నెలకు 8500 చొప్పన సంవత్సరానికి లక్ష రూపాయలు ఉపకార వేతనం ■ స్వామి నాథన్ కమిటీ సఫారస్‌లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత బిజేపీ గెలవకుండా నిలువరించే యత్నం ఫలించేనా?


**గుర్రం రాంమోహన్ రెడ్డి**
**7981018644**


కాంగ్రెసు పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీలు వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అధికారం చేపెట్టందుకు, బి.జె.పిని లోక్ సభ ఎన్నికల్లో నిలువరించెందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా... ఎటు వైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్ళుగా అధికారంలో వున్న బి.ఓ.పి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిని ఐదు న్యాయ" హామీలు విజయ తీరం వైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యావయాలపట్ల ఓకింత ప్రజలనుంచి సానుకూ లత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్న ప్రశ్నలు ఉత్పన్న మవుతన్నాయి. ఇండియా కూటమిలో అనేక రాజకీయ పక్షాలు ఉన్నప్పటికి కాంగ్రెస్ పార్టీ పలు హామీలతోపాటు "యువన్యాయం" "నారీ న్యాయం" "రైతు న్యాయం" శ్రామిక న్యాయం" సామాజిక న్యాయం వుంటి ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. సి.పి.ఐ. సి.పి.ఐ.యం, ఆర్.జె.డి., సమాజ్ వాజ్ పార్టీ, డి.యం.కె. నేషనల్ కాన్ఫెరెన్సు, పీపల్స్ డెమాక్రటిక్ పార్టీ, శివసేనా, నేషనల్‌లిస్టు కాంగ్రెస్ పార్టీ, జార్ఖండ్ ముక్తిమోర్చ, వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జత కట్టి లోక సభ ఎన్నికలు - 2024 పోటి పడుతున్నాయి. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు వేరు వేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి.

కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తు పెట్టుకోగా, మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదాలోకి తలపడుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీల ప్రభావం చూపి విజయాన్ని ఏ మెరకు అందిస్తాయన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఇండియా కూటమిలోని భాగ్యస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా! కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారంటీలతోపాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినుపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఒక్కసారి పరిశీలిద్దాం. సమన్యాయం, గ్యారంటిలో జనగణనతోపాటు ఆర్థిక, సామాజిక, అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కు, రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్.సి., ఎస్.టి. ఓ.బి.సిలకు రిజర్వేషన్ 50 శాతం మించకూడదనే పరిమిత తొలగింపు ఎస్.సి., ఎస్.టిలకు ఉపప్రణాళిక, ఎస్.సి., ఎస్.టి. వర్గాల జనాభ ప్రాథిప్రదికన వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు, జల్ జంగల్ జమీన్‌కై చట్టపరమైన హక్కులు అమలు, గిరిజన, ఆదివాసి సమస్యలను సత్వర పరిష్కారం చేస్తామని హామి ఇచ్చింది. రైతు సమన్యాయంలో స్వామి నాథన్ కమిటీ సఫారస్‌లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాపి కమీషన్ ఏర్పాటు చేసి రుణమాపి కోసం కృషి పంట నష్టం జరిగిన రైతులకు పంటల భీమా పథకం ద్వారా 30 రోజల్లో పరిహారం. రైతుల లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతు లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ బరోసనిచ్చింది.

కార్మిక న్యాయం, ఆరోగ్య హక్కు చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు, మందులు, ఆపరేషన్‌తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు 400 చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతాల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసంఘటిత కార్మికులకు జీవిత భద్రత ప్రమాద భీమా వర్తింపు, కీలక ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామని స్పష్టమైన హామీను ఓటర్లు ముందు ఉంచింది. యువ న్యాయం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగాల భర్తీకీ జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకు నెలకు 8500 చొప్పున సంవత్సరానికి లక్ష రూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశ పరీక్షల లీకేజీలను అరికట్టెందుకు కొత్త చట్టం. కార్మికులకు సామాజిక భద్రతో కూడిన అణువైన పరిస్థితులు ఏర్పాటు. యువ కిరణాల పేరిట 5 వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. మహిళ న్యాయం పేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాలలో 50 శాతం రిజర్వేషన్‌లు, అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్ణ భోజన కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళ అధికారిని నియమిస్తాం. ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గృహ వసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్‌పార్టీ ఇచ్చింది. ఐ.టి. ఐ.ఆర్. ప్రాజెక్టు పునర్ ప్రారంభం, విభజన చట్టంలో పెర్కొన్న విధంగా ఖాజీపేటలో కోచ్ ప్యాక్టరీ, భయ్యారంలో ఉక్కు ప్యాక్టరి, హైదరాబాద్ ఐ.ఐ.యం., పాలమూరు రంగారెడ్డికి జాతీయ ఓదా, దక్షణ భారతదేశంలో నీతి అయోగ్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు. నూతన ఎయిర్‌పోర్టులు, మనుగూరు రామగుండం నూతన రైల్వే నిర్మాణం, నాలుగు సైనిక పాఠశాలలు ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఎవియేషన్ యూనివర్శిటి ఏర్పాటు, 73, 74 రాజ్యంగా సవరణ క్రింద కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతిలకు బదులు చేయటం, ప్రతి ఇంటికి సౌర శక్తి సరఫరా, హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ బెంగుళూరు కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రీయల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారలక్క జాతరలకు జాతీయ ఓదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి కురిపించింది. అటు జాతీయ స్థాయిలో గ్యారెంటీలను, ఇటు రాష్ట్రానికి ఇచ్చిన హామీల విషయంలో ఓటర్లు, సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 5 గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కాంగ్రెస్ పార్టీ ఓటర్లకు వివరిస్తూ, ఆకుట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమయింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంతవరకు ఫలితాలను ఇస్తాయన్న విషయం జూన్ 3న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ న్యాయకత్వం మాత్రం, తాము ఓటర్ల ముందు ఉంచిన హామీలపట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నరన్న విశ్వాసంతో ఉంది.

# కూటమి హామీలు అమలు ఎంత వరకు సాధ్యం?

■ ఆడవాళ్ళకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం ■ సామాజిక పింఛన్లు నాలుగు వేలు ఇవ్వటం సాహసమే ■ డబ్బు ఎక్కడ నుంచి తెస్తారో అనే బెంగ జనంలో ■ పథకాల అమలులో కఠిన నిబంధనలు పెడితే ప్రభుత్వం నిలువదు ■ కూటమిలో అభిప్రాయ బేధాలకు అవకాశాలు




**కనుమ ఎల్లారెడ్డి.**
**93915 23027**


ఆంధ్ర లో కూటమి పలు హామీలు గుప్పించింది. ప్రత్యేకంగా తెలుగు దేశమే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించింది. అందులో ఆడవాళ్ళకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం ఉపయుక్తమే. అయితే దీని స్థానంలో ఛార్జిస్ గణనీయంగా తగ్గించి ఉంటే బాగుండేదేమో. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఎప్పుడు నష్టాలతోనే నడుస్తుంది అనే మాట వింటువుంటాం. మరి ఈ నష్టం ఎలా పూడుస్తారో. దీనికి తోడు సామాజిక పింఛన్లు నాలుగు వేలు ఇవ్వటం సాహసమే. దీనికి వనరులు అవసరం. మరియు వాలంట్రీ లందరికి నెల, నెల పది వేలు వేతనం ఇవ్వటం కూడ అబ్బుర పరచింది. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదినే జీతాలు ఇవ్వటం ఉద్యోగుల శ్రేణులను ఆనందపరచ వచ్చు. తెలుగు దేశం హామీలు అయితే ఇచ్చింది అమలు చేస్తే ఇక తిరుగు ఉండదు. పాఠశాల కు వెళ్ళే వాళ్ళు ఇంటిలో ఎంత మంది ఉంటే అందరకు డబ్బు ఇవ్వటం మంచిదే. దీని వల్ల చదువుకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. ఇంకా వెనుకబడిన వాళ్ళకు పింఛన్లు, దివ్యా0గులకు పింఛన్లు, ఆడవాళ్ళకు 1,500 ఇవన్నీ ఇవ్వాలి. ఈ డబ్బు ఎక్కడ నుంచి తెస్తారో అనే బెంగ ఉంది. ఈ పథకాలకు ఏవైనా కఠిన నిబంధనలు పెడితే మాత్రం ప్రభుత్వం నిలువదు. కూటమిలో కూడ అభిప్రాయ బేధాలు వస్తాయి. అందుకే ఇచ్చిన హామీలు కఠిన నిబంధనలు లేకుండా అమలు జరగాలి. ఇప్పుడు పాలక పక్షానికి సామాజిక పింఛన్లే మంచి పేరు తెచ్చి పెట్టాయి. అదే విధంగా కూటమి కూడ తెచ్చుకోవాలి.

రాష్టానికి అప్పుల బెడద తప్పదు. డబ్బులు కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిందే. ఇక్కడ కుంటి సాకులు చెప్పరాదు. పోలవరం కాస్త ఆలస్యమైన ఇబ్బంది లేదు. కాని చెప్పిన సంక్షేమ పథకాలు మాత్రం అమలు చేయాల్సిందే. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి చుస్తే అగమ్యగోచరంగా ఉంది. దీన్ని కూటమి చక్క దిద్దాలి. రాజధాని నిర్మాణానికే వేల కోట్లు అవసరం అవుతాయి. దీనికి మాత్రం కేంద్రం మీద ఆధారపడవల్సిందే. యన్. డి. ఏ కేంద్రం లో, రాష్టం లో కూటమి వస్తే ఫర్వాలేదు. పొరపాటున కేంద్రంలో ఇండియా కూటమి వచ్చి, రాష్టం లో తెలుగు దేశం కూటమి వస్తే మాత్రం తిప్పలు తప్పవు. ఏ పథకం సక్రమంగా అమలు కావు. ముఖ్యంగా ఆంధ్ర లో తీవ్ర నిరసన ఏర్పడుతుంది. హామీలు ఇవ్వటం కాదు ముఖ్యం. వాటిని అమలు పరచటమే కష్టం. రైతులకు ఆర్థిక సహాయం చేయటం, ఒకటా, రెండా ఎన్నో సంక్షేమపథకాలు అటు తెలుగు దేశం, ఇటు కూటమి వేరు వేరుగా అమలు చేస్తాం అని ప్రకటించారు. ఒక వేళ తెలుగు దేశం అధికారం లోకి వస్తే చెప్పిన మాట ప్రకారం సామాజిక పింఛన్లు పంపిణి చేయాలి. కొంత మంది ఆరు నెలల పై బడి తీసుకోకపోయినట్లుతే అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్దరించాలి. లేకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు రావటం ఖాయం. పింఛన్ తీసుకుంటూ ఆగిపోయిన వాళ్ళకు తప్పకుండా ఇవ్వాలి. ఇవన్ని కొత్త ప్రభుత్వానికి సవాలే. ఒక ప్రక్క రాజధాని, మరో ప్రక్క చెప్పిన వన్నీ అమలు చేయాలంటే ఎంతో నైపుణ్యం ఉండాలి. కూలిన రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగు పరచాలి. గత ప్రభుత్వ తాలుకు అప్పులు ఉంచి వెళ్ళింది. వాటిని భర్తీ చేయాలి, అందుకేపథకాలు ఇవ్వలేక పోతున్నాం, సహకరించండి అనే మాటలు వద్దు. ఈ విషయం మీకు తెలియదా అని ప్రజలు అంటారు. ఎంత కష్టం ఉన్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా, మీరు చెప్పారు. మీకు ఓటు వేశాం అని ప్రజలు చెబుతారు. అప్పుడు ప్రతి పక్షం కూడ అధికారం లో ఉన్న ప్రభుత్వం పై మాటల దాడి ప్రారంభిస్తుంది. పత్రికలలో విమర్శలు ఉంటాయి.కనుకఎవరికీ ఛాన్స్ ఇవ్వక కూటమి రాష్టం లో పథకాలు అమలు చేయాలి, అవి ప్రజలకు చేరాలి.రాష్టం లో భారతీయ జనతా పార్టీ ఎన్ని సీట్స్ గెలుస్తుందో, జనసేన ఎన్ని గెలుస్తుందో దాన్ని బట్టి తెలుగు దేశం అడుగేస్తుంది. వీటికి ఏ మాత్రం చెప్పుకొదగ్గ సీట్స్ రాకపోతే మాత్రం తెలుగు దేశం వాటితో తెగ తెంపులు చేసుకుంటుంది. భారతీయ జనతా పార్టీ తో సఖ్యత గా ఉండొచ్చు. ఎందుకంటే నిధులు అవసరం కాబట్టి.

ఆంధ్ర ముఖ చిత్రాన్ని బట్టి చుస్తే చంద్ర బాబు రెండేళ్ల పరిపాలించి, పగ్గాలు లోకేష్ కు అప్ప జెప్పి కేంద్రం లో కీలక పదవులు (రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి )కి ఎన్నిక కావొచ్చు అనే అభిప్రాయం ఉన్నట్లుగా ఉంది.లోకేష్ కు లేకపోతే అచ్చేమనాయుడికి ఇవ్వవచ్చు. జనసేనకు అవకాశం ఉండక పోవచ్చు. ఒక వేళ రాజకీయ ముఖచిత్రం మారి జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ కు అవకాశం వస్తుందేమో.., అందుకని ఆంధ్ర లో జన సేన కు ఎక్కువ సీట్లు ఇవ్వలేదు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారతీయ జనతా పార్టీ రెండు, మూడు సీట్స్ గెలిచినా, కేంద్రం లో అధికారం లో ఉంటే మాత్రం తెలుగు దేశం వదులుకోదు.. ఈ దిశలో జన సేన కూడ రాష్టంలో చెప్పుకొదగ్గ సీట్లు సాధించాలి. అప్పుడే ఆ పార్టీకి మనుగడ. లేకపోతే కూటమి బీటలు వారుతుంది. ఏది ఏమైనా కూటమి సఖ్యత గా ఉండాలి. పదవుల కోసం నాయకులు పొట్లడకూడదు. వాస్తవానికి తెలుగు దేశం ఎక్కువ స్థానాలలో పోటీ చేస్తుంది కనుక గెలిస్తే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడే అవుతారు. జన సేన చెప్పుకోదగిన సీట్లు సాధిస్తే మాత్రం ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అవుతారు.భారతీయ జనతా పార్టీ ఒక స్థానం లో గెలిచిన మంత్రిగా అవకాశం ఉంటుంది అప్పుడు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది.మరి ఆంధ్ర లో ఏమి జరుగుతుందో కాలమే సమాధానం ఇవ్వాలి.

# తలబొప్పికట్టిస్తున్న రాజ్యాంగ సవరణ




■ అంబేద్కర్ ఆలోచనలతో ఢీకొంటారా? ■ రాజకీయ పార్టీలకు అతి పెద్ద సవాలు ■ కేంద్ర మంత్రుల భిన్న ప్రకటనలు ■ జాతి అంతటా అయోమయం


**సి హెచ్ రమణా చారి,**
**9989863039**


రాజ్యాంగాన్ని మార్చడం అనే అంశం కొంతకాలంగా వార్తలలో నలుగుతుంది. పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈ వార్త మరింత వేడిని పెంచిందనే చెప్పాలి. దీనితో ముడిపడి ఉన్న రిజర్వేషన్ల రద్దు తేనే తుట్టెను మళ్లీ కుదిపినట్టయింది . రాజ్యాంగాన్ని మారుస్తాం! అన్న ప్రచారంతోనే ఈ సమస్యకు బీజం పడింది. ఎస్సీ., ఎస్టీ., బీసీ., ఓ బి సి. తదితర వర్గాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రమాదంలో పడుతుందనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాజ్యాంగాన్ని మార్చడం అంటే,డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలతో ఢీకొట్టడమే కాగలదు. ఇది అంత ఆశా మాషీ వ్యవహారం కాదు. ప్రస్తుతం రాజకీయ పార్టీల ముందున్న అతి పెద్ద సవాలు .పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఈ అంశంపై, రాజకీయ పార్టీలు తమ వైఖరిని తక్షణం స్పష్టం చేయాల్సిన పరిస్థితి అనివార్యమైంది.

రాజ్యాంగం రద్దు విషయం కీలకమైనందున ఈ సమస్య జాతీయ ప్రాధాన్యత ను సంతరించుకున్నది . ఈ విషయంపై కేంద్రంలో అధికారంలో ఉన్న %దీ. జీ.ా%. పార్టీ అధినాయకత్వం రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, రాజ్యాంగాన్ని మార్చమని ప్రకటిస్తుంటే, క్రింది స్థాయి మంత్రులు, వివిధ పదవుల్లో ఉన్నవారు రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లు తొలగిస్తాం అంటున్నారు. వీరిలో మరికొంతమంది ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్ మాత్రమే తొలగిస్తామని అంటున్నారు. కర్ణాటకలో ముస్లింలు రిజర్వేషన్లు తగ్గించి , దాని లింగాయత్ లకు కేటాయించిన విషయం మరువరాదు. మతం, కులం, రిజర్వేషన్ల అంశం దేశంలోని వివిధ ప్రాంతాలలో ( రాష్ట్రాల్లో) పరిస్థితులకు వేరువేరుగా ఉన్నాయి. ఒకే విధమైన నిదానంతో సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదు. జమ్మూ కాశ్మీర్, తమిళనాడు, కేరళ, తెలుగు రాష్ట్రాలు ఇలా ఒక్కో రాష్ట్రంలో ఈ సమస్య ఒక్కో విధంగా ఉంది. అందుకనే దేశవ్యాప్త ఎన్నికలకు, జాతీయ పార్టీలకు ఒకే నినాదం అన్నది జటిలంగా కీలకాంశం ఏమంటే ? దేశంలో ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ పెద్ద ఎత్తున జరుగుతుండటంతో,రిజర్వేషన్ల అమలు సమస్య చర్చకే రాని పరిస్థితి ఏర్పడింది . రాజ్యాంగంలో కల్పించబడిన అవకాశాలు సరిగా అమలు కావడం లేదని బహుజనులు, దళిత ఆదివాసీలు, మైనారిటీలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ రంగంబలహీనపడితే, రాజ్యాంగ సవరణ లేకుండానే ఆటోమేటిగ్గా రిజర్వేషన్లు రద్దయిపోతాయి . కానీ,ఈ మౌలికాంశం పెద్దగా చర్చకు రాకపోవడం శోచనీయం . సాంకేతికత, వృత్తి నైపుణ్యత ప్రధానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి . ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరమవుతుండగా, అంతంత మాత్రం గా మిగిలిన సంస్థలలో ఉన్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏపాటివి? జనాభా దామాషా ప్రకారం విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లభించడం లేదు. సమాజంలో పెరుగుతున్న హింస హెచ్చుమీరి, సామాన్య ప్రజల జీవించే హక్కు మృగ్యమై కేవలం పుస్తకాలలో నిద్రాణమై ఉన్నదన్న విషయం విధితమే. అందుకే ఇది అన్ని రాజకీయ పార్టీలకు చాలా చిక్కు సమస్య. అంత తేలిగ్గా అర్థం అయ్యేది కాదు. ఈ సమస్యను ప్రధాన ఎజెండాగా, నినాదంగా మార్చి, ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి . ఒకవేళ పాలక పార్టీలు ప్రజల మౌలిక సమస్యలను చర్చించకుండా, మరుగున పెట్టేందుకు రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా రాజ్యాంగ రద్దు, రిజర్వేషన్ల రద్దు అంశాలను తెరపైకి తెచ్చారా? అన్న అనుమానాలు కూడా బహుళంగానే వినిపిస్తున్నాయి. ఈ విషయాల పట్లబుద్ధి జీవుల పాత్ర నామమాత్రంగానే కనబడుతున్నది.

భారతదేశంలో రాజ్యాంగ రద్దు, రిజర్వేషన్ల రద్దు సమస్య అంత ఆషామాషీగా జరిగేది కాదు. రాజ్యాంగాన్ని మార్చాలంటే ప్రాథమికంగా పార్లమెంటులో రెండింట మూడు వంతుల సభ్యుల ఆమోదం పొందాలి. కొన్ని సందర్భాలలో పార్లమెంటు,అసెంబ్లీ లు రెండింటిలో ఆమోదం పొందాల్సి వస్తుంది. ఇలా ఎన్నో విధానపరమైన సమస్యలు ఉంటాయి. ఇదేమీ అంత తేలికగా పరిష్కారం అయ్యే అల్లాటప్పా వ్యవహారం కాదు. అందుకేనేమో %దీ. జీ.ా%. పార్టీ తన బలాన్ని పెంచుకునేందుకు , పార్లమెంట్ ఎన్నికలలో 400 స్థానాల్లో గెలిపించాలని కోరుతుందనే అనుమానం బలపడుతుంది.

ఆర్.ఎస్. ఎస్ . ప్రముఖ్ సదాశివరావు గోల్వాల్కర్ తన పుస్తకం %ఔవ ఖఅం శీబతీ చీఞఅశీఅ ఫ్రశీశీ ఱఅవత్ఱఅటఱవం% రాస్తూ అధికారం చేజిక్కించుకోగానే మొదటగా చేయవలసింది ప్రభుత్వ ఆస్తులు, భూమి, అడవి సంపద అంతా ఇద్దరూ లేక ముగ్గురు విశ్వసనీయ సంపన్నులకు స్వాధీన పరచాలి.అప్పుడు ఏడు తరాల వరకు అధికారం మన వద్దే ఉంటుంది అన్నారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంగా, ఏర్పడి నడుస్తున్న బి జె పి కేంద్రంలో అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత సరిగ్గా ఇదే కార్యచరణ కొనసాగుతుండడం అందరి దృష్టిలో ఉన్నది. జాతి సంపదంతా ఆదాని, అంబానీ లకే దోచిపెడుతున్నారనే అపవాదు బిజెపి ఇప్పటికే మూట కట్టుకుంది. అందువల్లనే రాజ్యాంగం మార్పు,రిజర్వేషన్ రద్దు విషయంలో బిజెపి ద్వంద వైఖరి కారణంగా,మెజారిటీ ప్రజలు ఆ పార్టీని విశ్వసించడం లేదు. ఈ నినాదం ప్రజలలోకి ప్రబలంగా వెళితే ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ కి అధికారం దక్కించుకోవ డం అంత సులభం కాదు.

# పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కరెంట్ కోతల వల్ల హైదరాబాద్ నగరంలో పరిశ్రమలు వెళ్లిపోయే పరిస్థితి, ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర బుధవారం మెదక్ పార్లమెంట్ పరిధిలోని నర్సాపూర్ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో రాష్ట్రం ఆగమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందర్నీ వంచించిందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమే నెరవేర్చిందన్నారు. రైతుబంధు అందరికీ పడలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ జరగలేదన్నారు. వరికి బోనస్ బోగస్ అయిందని విమర్శించారు. కరెంట్ కోతల వల్ల హైదరాబాద్ నగరంలో పరిశ్రమలు వెళ్లిపోయే పరిస్థితి, ఐటీ ఇండస్ట్రీ దెబ్బతినే పరిస్థితి నెలకొందన్నారు. నర్సాపూర్ ప్రాంతానికి మంచి నీళ్లు రావాలని కోమటిబండ నుంచి ప్రత్యేక లైన్ వేయించానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నర్సాపూర్ లింక్ అయి లక్షా యాభై వేల ఎకరాలకు నీరు రావాలని శంకరంపేట వద్ద కాల్వలు కూడా తవ్వుతున్నారని తెలిపారు. మల్లన్నసాగర్ నుంచి నీళ్లు రావడం ప్రారంభమైతే నర్సాపూర్ బంగారు తునక అవుతుందన్నారు.
జకాంగ్రెస్ ఈ అభివృద్ధి చేస్తుందనే నమ్మకం తనకు లేదని, ఆ కాల్వ పూర్త మల్లన్నసాగర్ నుంచి నీళ్లు రావాలంటే ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలవాలన్నారు. మనందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశ్యం లేదన్నారు. రైతు బంధు వ్యవసాయం చేసినవారికి, పొలం దున్నినవాళ్లకే ఇస్తారట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్ను కేసీఆర్ ఎన్ని రకాలుగా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసునన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి దానికి ఏదో కొండి పెడుతోందని తొండి పెడుతోందని విమర్శించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సుల కోసమే వచ్చాను

- మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమే మిగిలింది
- కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలుపును ప్రజలు స్వాగతిస్తున్నారు
- ప్రధానమంత్రి నరేంద్రమోడీ
- ప్రజలను ఆకట్టుకున్న మోడీ ప్రసంగం
- హెలిప్యాడ్ వద్దకు చేరుకొని ఘనంగా స్వాగతం పలికిన భాజపా నేతలు
- రాజన్న ఆలయంలో గోమాత పూజా,దర్శనం
- మోడీ బ్యాంక్ బ్యాలెన్స్ రూ.5 లక్షలు
- మోడీ పక్కా లోకల్...! ఆరడుగుల బుల్లెట్ ...!!
- భాజపా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్



ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సుల కోసమే వచ్చాను...మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమే మిగిలింది...కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ గెలువును ప్రజలు స్వాగతిస్తున్నారని దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా బుధవారం నిర్వహించిన వేములవాడ జనసభ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరయ్యారు.
పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ పట్టణానికి విచ్చేసిన ప్రధాని మోడీకి హెలిప్యాడ్ వద్దకు భాజపా నాయకులు చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనం అనంతరం బహిరంగ సభాస్థలికి చేరుకున్నారు.
ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రసంగిస్తూ దక్షిణకాశీ భగవానుడు రాజరాజేశ్వర స్వామి కి ప్రణామాలు అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులకోసమే వచ్చానని, కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ గెలువును ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు.ఇది వరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయని, మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమే మిగిలిందని, మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా,ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారన్నారు. కరీంనగర్ లో బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందని ధీమా వ్యక్తంచేశారు.
కరీంనగర్ లో ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని,కాంగ్రెస్ పార్టీ ఓటమి కరీంనగర్ లో ఖాయమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభావం కరీంనగర్ లో మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. మీ ఓటు,ఆశీస్సులతోనే ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తీర్చి దిద్దానని, మూడోసారి భాజపా సర్కార్ దిశగా ప్రజలు మరోసారి ఆశీర్వదించి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన ప్రసంగాన్ని ముగించారు.

**ప్రధాని మోడీ పై బండి సంజయ్ ప్రశంసల వర్షం**

అనంతరం భాజపా కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి, భాజపా జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రసంగిస్తూ చరిత్రలోనే వేములవాడ రాజన్నను ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా విచ్చేసి దర్శించుకున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడీ దే అని కొనియాడారు.
అందరిలా మోడీకి ఆస్తిపాస్తులు లేవని, ఆయనకు కుట్రలు, కుతంత్రాలు తెలియవని, ఆయన బ్యాంకు బ్యాలెన్స్ కేవలం రూ.5 లక్షలు మాత్రమేనని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రజల గుండెల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న మోడీ పక్కా లోకల్...! ఆరడుగుల బుల్లెట్ అని బండి సంజయ్ కితాబిచ్చారు

**రాజన్నను దర్శించుకున్న ప్రధాని మోడీ**

ఆలయంలో గోమాత పూజ,ప్రత్యేక పూజలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మొదటగా రాజన్న దర్శనానికి హెలికాప్టర్లో ఆలయ పార్కింగ్ స్థలంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న బిజెపి శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.రాజన్న ఆలయానికి చేరుకొన్న ప్రధాని నరేంద్ర మోడీ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గోమాతకు పూజలు



నిర్వహించి,విఘ్నేశ్వరుడికి,శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు.దర్శనం అనంతరం మహా మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం గావించగా, స్థానాచార్యులు అప్పాల భీమేశ్వర శర్మ స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి,లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# క్రిషాంక్ అరెస్టు సరికాదు

- ఈ కేసులో రేవంత్‌ను అరెస్టు చేయాలి
- రిమాండ్‌లో ఉన్న క్రిషాంక్‌కు కేటీఆర్ పరామర్శ
- రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- ఫేక్ పోస్టులు పెట్టి గోబెల్స్‌ను మించిపోయారని విమర్శ



హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె క్రిషాంక్ కు కేటీఆర్ జైల్లో పరామర్శించారు. ఒకటో తేదీన ఆయనను ఓయూ సెలవులపై ఫేక్ సర్క్యూలర్ ను వాట్సాప్ లో .. సోషల్ మీడియాలో వైరల్ చేశారని అరెస్టు చేశారు. అప్పట్నుంచి రిమాండ్ లో ఉన్న క్రిషాంక్ కు కేటీఆర్ బుధవారం పరామర్శించారు. ఆ తర్వాత క్రిషాంక్ సతీమణి తో కలిసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు ఈ కేసులో జైలుకు వెళ్లాల్సి ఉందన్నారు. క్రిషాంక్ సోషల్ సోషల్ మీడియాలో పోస్టు చేసినదే అసలైనదని.. రేవంత్ రెడ్డినే పేక్ సర్క్యూలర్ పోస్టు చేశాడని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై నిజానిజాలు తేల్చుకునేందుకు రావాలని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు చేసింది నిజమైనది అయితే తాను జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. అది ఫేక్ అని తేలితే రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారా అని సవాల్ చేశారు. దమ్ముంటే తన సవాల్ ను స్వీకరించాలన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని వెంటనే క్రిశాంక్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ సర్కార్ చేసిన వెధవ పనికి క్షమాపణ చెప్పాలని క్రిశాంక్పై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి.. రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఏప్రిల్ నెలాఖరులో ఓయూ క్యాంపస్ ను నీటి కొరత, కరెంట్ కొరత కారణంగా మూసి వేస్తున్నట్లుగా ఓ సర్క్యూలర్ వైరల్ అయింది. బీఆర్ఎస్ నేతలు ఈ సర్క్యూలర్ ను హైలెట్ చేశారు. అయితే ఓయూకు ఎప్పటి మాదిరిగానే సెలవులు ఇచ్చారని నీటి కొరత, కరెంట్ కొరత కారణం కాదని.. బీఆర్ఎస్ నేతలు ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు స్వయంగా మండిపడ్డారు. కేసీఆర్ కూడా ఓయూ ఇష్యూపై సోషల్ మీడియాలో స్పందించారు. తర్వాత రేవంత్ రెడ్డి కేసీఆర్ కు సమాధానం ఇస్తూ.. ట్వీట్ చేశారు. ఫేక్ పోస్టులు పెట్టి గోబెల్స్ ను మించినపోయారని విమర్శించారు. తానే స్వయంగా ఇదీ ఒరిజినల్ అని ఓ సర్క్యూలర్‌ను పోస్ట్ చేశారు.
అయితే తమదే నిజమని రెండు పార్టీల నేతలు వాదులాడుకోవడం ప్రారంభించారు. అయితే తమ సర్క్యూలర్ ను ఎడిట్ చేశారని ఓయూ వార్డెన్ ఫిర్యాదు చేయడంతో ఓయూ పోలీసులు క్రిషాంక్ మీద కేసు పెట్టారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వస్తున్న సమయంలో చౌటుప్పల్ వద్ద అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కోర్టు బెయిల్ ఇవ్వకపోవడంతో ఆయన గత ఎనిమిది రోజులుగా జైల్లో ఉండాల్సి వస్తోంది.

# శరీర రంగుతో అవమానిస్తారా?

- శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై మోడీ మండిపాటు
- ఎన్డీయే విజయం ఏనాడో ఖాయమైంది
- మామునూరులో భాజపా ఎన్నికల ప్రచార సభలో ప్రధాని



వరంగల్: మూడో విడత సార్వత్రిక ఎన్నికలతోనే ఎన్డీయే విజయం ఖాయమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వరంగల్ పరిధిలోని మామునూరులో నిర్వహించిన భాజపా ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన జాతి వివక్ష వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. శరీర రంగు చూపి ప్రజలను అవమానిస్తారా? అని మండిపడ్డారు.
కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి ముస్లింలకు ఇచ్చారు. ఎస్సీల విషయంలో ఆ పార్టీ వెనకడుగు వేసింది. దీనిపై నేనిచ్చిన వాగ్దానం నెరవేరుస్తా. తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేశాం. అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక దళిత వర్గానికి చెందిన రామ్నాథ్ కోవింద్ను రాష్ట్రపతిగా చేశాం. రెండోసారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశాం. ఆ ఆదివాసీ బిడ్డను హస్తం పార్టీ వ్యతిరేకించింది. ఆమెను ఓడించాలని యత్నించింది. దేశాన్ని ఎటువైవు తీసుకెళ్లాలని ఆ పార్టీ చూస్తోంది? చాలా మంది ప్రజల శరీరరంగు నలువు ఉంటుంది. దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా? శ్రీకృష్ణుడి రంగు కూడా నలువు అని గుర్తించాలి అని మోదీ వ్యాఖ్యానించారు.
దక్షిణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన వేళ ప్రధాని ఈ విధంగా స్పందించారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని.. శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎక్కడ గెలుస్తుందో భూతద్దంలో వెతకాల్సిన పరిస్థితి. ఆ పార్టీ హయాంలో రూ.వేల కోట్ల కుంభకోణాలు వెలుగుచూశాయి. ఇండియా కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను తీసుకువస్తామని చెబుతోంది. ప్రతి పార్టీకి ఒక్కో ప్రధాని ఉంటే దేశం బాగుపడుతుందా? రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసగించింది. రాష్ట్రంలో అ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయింది. ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజల సొమ్ము దోపిడీకి గురవుతోంది. అందులో ఒక భాగం హైదరాబాద్.. మరో భాగం దిల్లీకి వెళ్తోంది. భారాస ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణానికి పాల్పడింది. ఆ పార్టీని రక్షించే పనిలో కాంగ్రెస్ ఉంది. కాళేశ్వరం పేరిట జరిగిన నష్టాన్ని ఇప్పుడు రైతులు భరించాల్సిన పరిస్థితి. అన్నదాతకు భాజపా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పసువు రైతుల కోసం పసువు బోర్డు ఏర్పాటు చేశాం. రికార్డు స్థాయిలో వరి, పత్తి కొనుగోళ్లు చేశాం. అన్నదాతలకు కిసాన్ సమ్మాన్ నిధి అందిస్తున్నాం. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని వునరుద్ధరించాం. వరంగల్లో టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేసినా సరిగా నిర్వహించట్లేదు అని మోదీ అన్నారు.
ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించిన సభలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్ లోక్సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. సభ ప్రారంభానికి ముందు శ్రీరాజరాజేశ్వర స్వామిని మోదీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నాం.
భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు కరీంనగర్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత.. భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం.. ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే.. నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ధి కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా.
దేశవ్యాప్తంగా ఆర్ఆర్ ట్యాక్స్పైనే చర్చ అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి దిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోంది. ఆర్ఆర్ఆర్ సినిమా కంటే ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు మించిపోయాయి. తెలంగాణలోని ఆర్ లూటీ చేసి.. దిల్లీలోని ఆర్కు ఇస్తున్నారు. వారి ఆటను ప్రజలు గమనిస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెబుతారు అని మోదీ అన్నారు.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం

- ప్రజలు ఖండిస్తున్నారన్నది యదార్థం
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న రిజర్వేషన్ రద్దు ప్రచారం విఫలమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తోన్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని తెలిపారు. రిజర్వేషన్ లబ్ధిదారులే భాజపాపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు భాజపా గెలవబోతోందన్నారు. విపక్షాలు చేస్తోన్న వ్యతిరేక ప్రచారం తమకు సానుకూలంగా మారుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంతడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శగా పేర్కొన్నారు. సీఎం ప్రసంగాల్లో అసహనం కనిపిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి స్వయంగా.. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రిజర్వేషన్లపై ఎలాంటి ఆందోళన అక్కర్లేదని చెప్పినా దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇద్దరు ముగ్గురు జర్నలిస్టులను జైల్లో వేస్తే బుద్ధి వస్తుందన్న రేవంత్ రెడ్డి ప్రకటనలు ఆయన అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. భాజపా చేపట్టిన ఊరూరా ప్రచారానికి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా స్థానిక మైనారిటీ నాయకులు అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన స్థానిక నాయకులు,కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పవలసిన సమయం వచ్చిందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,మహిళలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్లలా కన్పిస్తారు

**భారత్‌లో భిన్నత్వంపై కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలు**

లోక్సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా ( వ్యాఖ్యలు హస్తం పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. ఇటీవల వారసత్వ పన్నుపై మాట్లాడి వివాదంలో చిక్కుకున్న ఆయన.. అది సద్దుమణగక ముందే కొత్త దుమారానికి తెరలేపారు. భారత్ ను విభిన్న దేశంగా అభివర్ణించే క్రమంలో ఆయన చెప్పిన పోలికలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై భాజపా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయన జాతి వివక్షకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది.

**శామ్ పిట్రోడా ఏమన్నారంటే..?**

ది స్టేట్స్మన్ పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత ప్రజాస్వామ్యం, భిన్నత్వం గురించి ఆయన మాట్లాడారు. లౌకిక దేశాన్ని సాధించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిషర్లతో పోరాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి మన దేశమే ఉత్తమ నిదర్శనం. మనది వైవిధ్యమైన దేశం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమ వాసులు అరబ్బులుగా కన్పిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేతజాతీయులుగా.. దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు. ఇవన్నీ ఎలా ఉన్నా.. మనమంతా సోదరసోదరీమణులమే. భాషలు, మతాలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లను పరస్పరం గౌరవించుకుంటాం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మన మూలాల్లో పాతుకుపోయాయి అని అన్నారు. అయితే, భారతీయుల రూపురేఖలపై శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తాజా వివాదానికి తెరలేపాయి. దీనిపై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందిస్తూ.. నేను ఈశాన్య భారతానికి చెందిన వ్యక్తిని. కానీ భారతీయుడిలా కన్పిస్తా. వైవిధ్య భారతావనిలో మనం విభిన్నంగా కన్పించినా మనమంతా ఒక్కటే. కాస్త మన దేశం గురించి కనీస జ్ఞానం తెలుసుకోండి అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. భాజపా లోక్సభ అభ్యర్థి, నటి కంగనా రనౌత్ మాట్లాడుతూ.. శామ్ పిట్రోడా.. రాహుల్ గాంధీ మెంటార్. భారతీయులపై ఆయన ఎలాంటి వివక్షపూరిత వ్యాఖ్యలు చేశారో చూడండి. విభజించు-పాలించు అనేదే కాంగ్రెస్ సిద్ధాంతం. ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు.ఇటీవల పిట్రోడా వారసత్వ పన్ను గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని



ప్రకారం.. ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే.. ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55 శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉంది అని అన్నారు. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో కాంగ్రెస్ స్పందించింది. అదంతా ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

# దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఎండోమెంట్ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎండోమెంట్ కమీషనర్ కార్యాలయంలో శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ కమీషనర్ , సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు తో పాటు పలువురు అడిషనల్ కమీషనర్లు, జాయింట్ కమీషనర్లు, అసిస్టెంట్ కమీషనర్లు, ప్రధాన దేవాలయాల కార్యనిర్వాహక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆదీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఇదివరలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో సందర్శించే భక్తులకు తగు మౌళిక సదుపాయాలు, త్రాగు నీరు, గ్రీన్ మ్యాట్స్ , కార్పెట్స్, భక్తులకు ఎండా ప్రభావం తగలకుండా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. దేవాలయాలకు చెందిన నిధులు దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# రైతులు పోరాడండి!



- హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవండి
- ఆర్మూర్ రైతులకు రేవంత్ రెడ్డి పిలుపు
- ఆ రాష్ట్రాల రైతులు ప్రధాని మోడీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారు
- ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని ఆగ్రహం
- అర్వింద్ కూడా పసుపు బోర్డు అని చెప్పి మోసం చేశారు: సీఎం

తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: పసువు బోర్డు కోసం ఆర్మూర్ రైతులు హర్యానా, పంజాబ్ రైతుల బాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలువునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్లో నిర్వహించిన రోడ్డుషోలో సీఎం మాట్లాడుతూ పంజాబ్, హర్యానా రైతులు ప్రధాని మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారన్నారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను కవిత గెలిచాక మరిచారని విమర్శించారు. ఆ తర్వాత అర్వింద్ కూడా పసువు బోర్డు తెస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు.2019లో రాజ్నాథ్ సింగ్ను తీసుకువచ్చి పసువుబోర్డుపై ప్రకటన చేయించారని, ఇప్పుడు మోదీని తీసుకువచ్చి అదే మాట చెప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఇచ్చిన హామీలను జాప్యం చేస్తారా? అని నిలదీశారు. జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పవలసిన సమయం వచ్చిందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అందులో భాగంగానే మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, యూనిట్ల కరెంట్ ఫ్రీ, ఐదు లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంచడం, ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయల గ్యారెంటీ లాంటి పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో 14 పార్లమెంట్ సీట్లు గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.

# అక్కలు క్షమాపణ చెప్పాలి : కడప వైసిపి అభ్యర్థి అవినాష్

కడప ... తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల, డాక్టర్ సునీత క్షమాపణలు చెప్పే రోజు కచ్చితంగా వస్తుందన్నారు వైసీపీ తరవున కడపలో పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డి. వివేక హత్య కేసులో పొద్దస్తమానం నోటికి వచ్చినట్టు తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి చేసిన కామెంట్స్ వింటూ ఉంటే కోపం రావడం లేదన్న అవినాష్ బాధేస్తోందని అన్నారు.
కడప ప్రచారంలో పాల్గొన్న అవినాష్ రెడ్డి... వైఎస్ ఉన్నంతర కాలం పోరాడిన వ్యక్తులతోనే తన అక్కలు సునీత, షర్మిల చేతులు కలిపి జగన్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులతో పోరాడే శక్తిని ప్రజలకే ఇస్తారని అన్నారు. చంద్రబాబు కుట్రలో భాగంగానే ఇదంతా ఓ ప్లాన్ ప్రకారం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా చంద్రబాబు విజయం కోసం షర్మిలకు టాస్క్ ఇచ్చారని ఆరోపించారు. 2019లో వివేక హత్య కేసు జరిగితే... 2021 వరకు ఎవరూ మాట్లాడింది లేదని తర్వాత కుట్రలు మొదలయ్యాయని అన్నారు. తానే చంపానని చెప్పుకుంటున్న దస్తగిరికి అంతా మద్దతు ప్రకటిస్తున్నారని... వాచ్మెన్ రంగన్న కూడా ఇప్పుడు మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. తప్పుడు ప్రచారంలో తనను మాత్రం ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వాపోయారు.
ఎలాంటి తప్పు చేయకపోయినా తనను తన ఫ్యామిలీని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు అవినాష్. అందరి వాడుగా ఉండే భాస్కరెడ్డి లాంటి వ్యక్తిని కూడా జైల్లో పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తప్పులేకపోయినా కేసులతో ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. అయితే ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కచ్చితంగా నిలబడతానన్నారు. కచ్చితంగా ప్రజలు మద్దతు ఉంటుందని అభిప్రాయపడ్డారు. తామంతా నిర్దోషులమని తెలిసే రోజు ఒకటి ఉంటుందన్నారు. ఇప్పుడు తిట్టిన వాళ్లే ఆ రోజు వచ్చి క్షమాపణలు చెప్పాలని అది తను వినాలని అన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుపై కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. ఏపీలో పార్టీ నష్టపోతుందని తెలిసినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ కాస్త మెరుగుపడిందనే అభిప్రాయం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కోమటిరెడ్డి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయన సోమాజిగూడ ప్రెస్క్లబ్లో 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో మాట్లాడారు. క్లిష్ట పరిస్థితుల్లో ఎన్నికలు దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఎన్నికలు జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కోమటిరెడ్డి అన్నారు. రెండుసార్లు బ్లాక్ మనీని వెనక్కి తెస్తామని చెప్పిన మోదీ ఇప్పుడు రాముడి జపం చేస్తున్నారన్నారు. మోదీ పదేళ్ల పాలనలో దేశ సంపద అంబానీ, అదానీ చేతుల్లోకి వెళ్లిందని విమర్శించారు. ఓట్ల కోసమే బీజేపీ రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తోందన్నారు. మరోసారి మోదీ ప్రధాని అయితే ఎన్నికలు జరగకుండా శాశ్వత ప్రధానిగా ప్రకటించుకుంటారన్నారు. మోదీ సహా బీజేపీ నేతలు చేస్తున్న ఆర్ఆర్ ట్యాక్స్ ఆరోపణలను ఖండించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒక్క టెండర్ కూడా పిలవలేదని, జీతాలు ఇవ్వలేనిస్థితి నుంచి ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇవి మోదీకి కనిపించడం లేదా? అని నిలదీశారు. ఉత్తరాదిన బీజేపీపై వ్యతిరేకత వచ్చిందని, అందుకే దక్షిణాదిన సీట్ల కోసం మోదీ రాజకీయ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.కేసీఆర్పై ఆగ్రహం : కేసీఆర్ అబద్ధాలు రామాయణం కంటే పెద్దదన్నారు. డిపాజిట్ల కోసమే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మాట్లాడే భాషకు ఎన్నికల కమిషన్ రెండు రోజులు మాత్రమే కాదని... శాశ్వతంగా ఆంక్షలు విధించాలని వ్యాఖ్యానించారు.

## ప్రాణహిత కడతాం, ఉమ్మడి ఆదిలాబాద్

# రైతులకు సాగునీళ్లు ఇస్తాం

● బీజేపీ అధికారంలోకి రాదన్న భయంతో ప్రధాని మత విద్వేష ప్రసంగాలు ● నిర్మల్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నిర్మల్: బీజేపీ మరోసారి ఎన్నికల్లో నెగ్గి, ప్రధానిగా నరేంద్ర మోదీ హ్యాట్రిక్ కొడతారని కాషాయ పార్టీ నేతలు ధీమాగా ఉన్నారు. అయితే ఈసారి ఓటమి ఖాయమని భావించి ప్రధాని మోడీ దేశంలో మత వైశమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి మల్లు విక్రమార్క ఆరోపించారు. ప్రశ్నించే గొంతుక ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలంటే ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సమావేశానికి పార్టీ తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షీ తో కలిసి భట్టి హాజరయ్యారు.

ఆత్రం సుగుణను గెలిపించాలని పిలుపు

ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ విజయానికి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మే 13న పోలింగ్ అని, ఈ నాలుగు రోజులు చాలా జాగ్రత్తగా పోల్ మేనేజ్మెంట్ నిర్వహించాలన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపికి ఓటు వేస్తే మన హక్కులు పోతాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశ ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న మోదీ ఒకవైపు ఉంటే, లౌకికవాదాన్ని నిలబెట్టాలనుకున్న రాహుల్ గాంధీ మరో వైపు ఉన్నారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లు తొలగించాలని కుట్ర చేస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులు, దేశ సంపద, మనకే ఉండాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని ప్రజలకు భట్టి విజ్ఞప్తి చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని మరోసారి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రుజువైందన్నారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని, కేంద్రం తెచ్చిన నల్ల చట్టాలకు బిఆర్ఎస్ ఎంపీలు మద్దతి ఇచ్చినట్లు గుర్తు చేశారు. బిఆర్ఎస్ బలమున్నచోట బిజెపి బలహీనమైన అభ్యర్థిని.. బిజెపి అభ్యర్థి బలమున్న చోట బిఆర్ఎస్ బలహీనమైన అభ్యర్థిని పెట్టాయని ఆరోపించారు.

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రైతుల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాయి. రైతు భరోసా రాకుండా రెండు పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయి. రైతు భరోసా విషయంలో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఓబిసి కులగణన ద్వారా దేశ సంపద జనాభా దమాషా ప్రకారం వారికి వాటా లభిస్తుంది. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ బిజెపి పెద్దలకు చెబితే పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా దమాష ప్రకారంగా హక్కులు, సంపద కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు

బీఆర్ఎస్ 10 ఏళ్లు మోసం చేసింది

బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉన్నా సాగు నీళ్ళు ఇవ్వకుండా ఆదిలాబాద్ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాణహితను విస్మరించి కాళేశ్వరం నిర్మించి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కష్టాలను చూపించిందని ఆరోపించారు. ఎన్నికల తర్వాత ప్రాణహితను కచ్చితంగా నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ హయాంలోనే నిర్మించామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను బీఆర్ఎస్ పూర్తి చేయలేదన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భూములపై ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులను ధరణి ద్వారా చిన్నాభిన్నం చేశారన్నారు. ట్రైబల్ నాన్ ట్రైబల్ ప్రజల భూ సమస్యలను పరిగణలోకి తీసుకొని వారికి త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఐటీడీఏలను బలోపేతం చేస్తూ 100% నిధులు ఇచ్చి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను కచ్చితంగా ఆదుకుంటామని, పంట నష్టం అంచనా వేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామనట్లు తెలిపారు. అకాల వర్షంతో కల్లాల వద్ద, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు.

## రైతు భరోసాపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైతు భరోసాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక ప్రకటన చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల తర్వాత రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని స్పష్టం చేశారు. ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ కిసాన్ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది రైతు ప్రభుత్వమని, అన్నదాతలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందని తెలిపారు. పంద్రాగస్ట్ లోగా రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు.

## అభివృద్ధి చెందితే ఉచిత బియ్యం ఎందుకిస్తున్నారు?: కాంగ్రెస్ నేత వీహెచ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 25 లక్షల మందిని పైకి తీసుకువచ్చామని ప్రధాని మోదీ చెబుతున్నారని అదే నిజమైతే ఇంకా ఉచిత బియ్యం ఎందుకు ఇస్తున్నారు? అని కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పుకోవడంలో తాము విఫలమవుతున్నామన్నారు. మోదీ పదేళ్లలో ఏం చేశారో చెప్పడానికి ఏమీ లేదన్నారు. మోదీ మూడోసారి గెలిస్తే అదానీ, అంబానీలను మరింత కోటీశ్వరులుగా చేస్తారు తప్ప పేదలకు చేసేదేమీ లేదన్నారు. రాహుల్ గాంధీ కులగణన చేపడతామని హామీ ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశం సమిష్టిగా ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకం వేతనం 400 రూపాయలకు పెంచుతామన్నారు.

# బిజెపి అభ్యర్థి ఈటల ఓటమి ఖాయం



● మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానించిన ఈటల క్షమాపణ చెప్పాలి ● మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లు విజ్ఞులు, మేధావులు ● డబ్బులు, మద్యానికి లొంగుతారని బిజెపి అభ్యర్థి ఈటల మాట్లాడడం దురదృష్టకరం ● ఈటల, కెసిఆర్ ఒక్కటే, రాత్రి దోస్తీ పగలు కుస్తీ ● కెసిఆర్ దోచుకున్న కాళేశ్వరం అవినీతిలో ఈటలకు వాటా ఉంది ● 20 ఏళ్లు హుజురాబాద్‌లో రాజకీయం చేసి ఇప్పుడు మీరు ఎట్లా లోకల్ అవుతారు ● కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ● ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా పని చేశాను ● ఇది నీకు తెలియదా? ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు ● కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి లు డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు.. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి కు వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతున్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు.. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు.. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్.. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు.నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్.. అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ..ఈటలకు పదవి, పరపతి తప్ప..తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైవు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైవు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప.. మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## టెర్రరిస్ట్ సంస్థలన్నీ కాంగ్రెస్‌కి మద్దతు ప్రకటించాయి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల్లో టెర్రరిస్ట్ సంస్థలన్నీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించాయని ఆ పార్టీ కనుక అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళుతుందని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన నిజామాబాద్లో మీడియాతో మాట్లాడుతూ... ముస్లింలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని సిమి టెర్రరిస్ట్ సంస్థ ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికలు బీజేపీకి, టెర్రరిస్టులకు మధ్య జరుగుతున్నాయా? అనే సందేహం కలుగుతోందన్నారు. నిషేధిత సిమిపై 15 తీవ్రవాద కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. పీఎఫ్ఐ, సిమికి కాంగ్రెస్ మాతృసంస్థగా మారిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ రెండు సంస్థలు కాంగ్రెస్ పార్టీకి ఫండింగ్ చేస్తున్నాయన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని ఆ సంస్థలే కంట్రోల్ చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల పీఎఫ్ఐకి అడ్డాగా, బోధన్ నకిలీ పాస్పోర్టులకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఈటలకు ఎమ్మార్పీఎస్ మద్దతు

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతిస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈటల రాజేందర్ కి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల సంపూర్ణ మద్దతు ఇచ్చారు. బుధవారం తుముకుంటలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక సీటు కూడా ఇవ్వలేదనీ, ఏబిసిడి చేస్తానని ప్రామిస్ చేసింది నరేంద్ర మోడీ అయితే మోసం చేసింది మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ రాహుల్ గాంధీ అని ఆరోపించారు.కాంగ్రెస్ మాదిగల పొట్ట కొడుతుంటే బిజెపి మన ఆకలి బాధను తీరుస్తుందన్నారు. ఈటల రాజేందర్ మీద పోటీకి కాంగ్రెస్ పార్టీ ఒక రెడ్డిని, టిఆర్ఎస్ ఒక రెడ్డిని పెట్టింది. ఎస్సీ ఎస్టీ బీసీలు అందరం ఏకమై రాజేందర్ అన్నని గెలిపించుకుందామని అన్నారు. 17 స్థానాల్లో ఇద్దరికి మాత్రమే బీసీలకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చింది. రెడ్డి వర్గానికి 7 టికెట్లు ఇచ్చింది. 50 శాతం ఉన్నవారికి రెండు టికెట్లు ఏడు శాతం ఉన్నవారికి 7 టికెట్లు ఇచ్చుకున్నారు.బీసీ ఎస్సీ ఎస్టీలకు మద్దతుగా ఉన్న పార్టీ ఒక్క బీజేపీ మాత్రమేనని, అందుకే మా మద్దతు బీజేపీకే అని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ అనేక సామాజిక ఉద్యమాలను భుజాన వేసుకున్న నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను ఓటు బ్యాంకులుగా వాడుకుంది తప్ప ఏ రోజు కూడా ఆ జాతుల ప్రయోజనం కోసం పనిచేయలేదు. బీసీలకు టికెట్లు ఇవ్వకుండా మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. 27 మంది ఓబీసీ, 12 మంది దళితులు, ఎనిమిది మంది గిరిజనలు, ఐదు మంది మైనారిటీ మంత్రులను ఇచ్చిన ఘనత మోడీది. 60 శాతానికి పైగా అనగారిన వర్గాలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ రావాలంటే మోడీ ప్రధానమంత్రిగా నన్ను మీ ఎంపీగా ఎన్నుకుంటే నేరుగా లబ్ధిదారులకు ఇల్లు ఇచ్చే బాధ్యత మాది. పదవి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమో, బ్రోకరిజం కోసము కాదు. పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఈ పదవి కోరుతున్నాము.ప్రజలకు సేవ చేసే పాత్ర పోషిస్తానని మీ అందరికీ హామీ ఇచ్చారు.తమిళనాడు వాసులతో తో సమావేశం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నివాసముంటున్న తమిళియన్లతో సమావేశం అయిన ఈటల రాజేందర్. మల్కాజగిరిలో జరిగిన సమావేశంలో తమ మద్దతు ఈటలకు ఉంటుందని హామీఇచ్చిన తమిళియన్లు.ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మహిళమోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్ హాజరయ్యారు.

## మందకృష్ణకు ఇచ్చిన మాటను మరువను



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్కు రాజ్యాంగమంటే విలువ లేదని ప్రధాని మోదీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను ముస్లింలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదన్న రాజ్యాంగ విధానాన్ని కాంగ్రెస్ మరిచిపోయిందని చెప్పారు. ఎస్సీల అభివృద్ధి కోసం మందకృష్ణ మాదిగ ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నారని, వారి అభివృద్ధిపై మందకృష్ణకు తానిచ్చిన మాటను ఎప్పటికి మరువనని పేర్కొన్నారు.

## మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పీవీ కుటుంబ సభ్యులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులు ప్రధాని నరేంద్ర మోదీని హైదరాబాద్లో మంగళవారం కలిశారు. ఇటీవల పీవీకి కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇచ్చినందుకు గాను ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో షేర్ చేశారు. హైదరాబాద్లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుటుంబంతో గొప్ప సమావేశం జరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పీవీని భారతరత్నతో గౌరవించినందుకు ఆ కుటుంబం కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు. కొన్నేళ్లుగా దేశం పురోగమించడంపై ఆ కుటుంబం సంతోషం వ్యక్తం చేసిందని వెల్లడించారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు సుసంపన్నం కావడంపైనా ఈ సమావేశంలో చర్చించినట్లు ప్రధాని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన టిపియుఎస్ అధ్యక్షుడు గంధం రాములు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘాన్ని స్థాపించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గంధం రాములు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితికి అనుబంధంగా కొనసాగింది. సుమారు 25 వేల సభ్యత్వం గల తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు 80% ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ వసతి కల్పించాలని పోరాటం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో టీపీయు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంధం రాముడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాయంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని అందుకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఉద్యోగులను మమేకం చేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలువు కోసం కృషి చేస్తామన్నారు.

# అలసత్వం వద్దు..

హైదరాబాద్ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా తెలంగాణలో జరుగుతున్న ప్రచారం తీరు, అన్ని పార్టీల బలాబలాలపై వార్ రూమ్ నుంచి నేరుగా సమాచారం సేకరిస్తోంది. ఇందులోభాగంగా లోక్సభ ఎన్నికలకు కేవలం ఐదారు రోజులు ఉండడంతో తెలంగాణకు చెందిన ముఖ్య నేతలతో జూమ్ మీటింగ్ నిర్వహించింది ఏఐసీసీ. లోక్సభ నియోజకవర్గాల వారీగా ప్రచారం జరుగుతున్న తీరుపై ముఖ్యనేతలను అప్రమత్తం చేశారు ఆ పార్టీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్.

పార్టీ గెలుస్తుందన్న భావన ఏమాత్రం వద్దని కొందరు ఎమ్మెల్యేలను హెచ్చరించారాయన. ఈ సమావేశానికి సీఎం రేవంతడ్డి, ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, మంత్రులకు ఆయన దిశానిర్దేశం చేశారు. గంటన్నరపాటు సాగిన ఈ భేటీలో కీలక విషయాలను ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమికి అనుకూల వాతావరణం ఉందన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని సూచనప్రాయంగా చెప్పుకొచ్చారు.

## నేతలను హెచ్చరించిన కేసీ వేణుగోపాల్

ఈ ఎన్నికల్లో పనితీరు ఆధారంగానే భవిష్యత్తులో ఆయా నేతలకు పదవులు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు కేసీ వేణుగోపాల్. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున ఎక్కువ సీట్లు గెలుపొందాలని సూచన చేశారు. చాలామంది ఎమ్మెల్యేలు తమకు సంబంధం లేనట్టు ఉంటున్నారని, ఆ తరహా నిర్లక్ష్యం వద్దని సున్నితం గా హెచ్చరించారు కూడా. అంతేకాదు తమ నియోజకవర్గాల్లో అధిక మెజార్టీని తీసుకొచ్చే బాధ్యత కూడా ఎమ్మెల్యేలు, ఇన్చార్జులపైనే ఉందన్నారు కేసీ వేణుగోపాల్. పోలింగ్ జరిగే వరకు ప్రజలతో మమేకం కావాలన్నారు. అప్పటివరకు నియోజకవర్గం దాటి నేతలు బయటకు వెళ్లవద్దన్నారు. కొందరు నేతలు ఈ మీటింగ్కు హాజరు కాకపోవడం పై ఆయన కాసింత అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ముఖ్యంగా ఎన్నికల తర్వాత రుణమాఫీ అమలు చేస్తామన్నారు సీఎం రేవంత్. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు కేసీ వేణుగోపాల్.తెలంగాణలో దాదావు 15 సీట్లపై కన్నేసింది కాంగ్రెస్ హైకమాండ్. అందుకే నేతలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందనే దానిపై రిపోర్టు తెప్పించుకుంటోంది. నేతలు ఎక్కడెక్కడ వెనుకబడ్డారు? ఏ విధంగా వ్యవహరించాలి? ఏఏ అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే దానిపై ఎప్పటికప్పుడు గమనిస్తోంది. దాదావు రెండువారాల కిందట హైదరాబాద్కు వచ్చిన పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అప్పుడూ నేతలతో భేటీ అయి పలు విషయాలను ప్రస్తావించిన విషయం తెల్సిందే.

## త్రిబుల్ తలఖ్ బిల్లుతో ముస్లిం మహిళలకు స్వాతంత్ర్యం

### బిజెపి రాష్ట్ర ఎన్నికల మైనార్టీ మోర్చా ఇన్చార్జ్ షబానా మోమిన్



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్రిబుల్ తల బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంతో భారతదేశంలో ఉన్న ముస్లిం మహిళలకు స్వాతంత్రం సిద్ధించిందని రాష్ట్ర బిజెపి ఎన్నికల మైనార్టీ సెల్ ఇంచార్జ్ షబానా మోమిన్ అన్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి గెలువును కాంక్షిస్తూ ప్రత్యేకించి ముస్లింలు నివాసముండే పారడైజ్, కలసిగూడ లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మహిళలతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల గురించి వివరించారు. భారతదేశం అంటేనే విభిన్న జాతులు విభిన్న సంస్కృతుల మేలవింపు అని అన్నారు. దేశంలో ఎన్నో మతాలు, ఎన్నో సంస్కృతులు ఉన్నాయని ఎవరి మతం వారికే గొప్పది అయినప్పటికీ ఇతర మతాలను గౌరవిస్తూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిష్టాత్మక త్రిపుల్ తలాక్ బిల్లు ప్రవేశపెట్టి మహిళల జాతి గౌరవాన్ని పెంచారన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వ హాయంలో ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని భేటీ పడావో, బేటి బచావో అన్ని వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీలకు కూడా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో సఫలీకృతం అవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం లక్షలాది కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గంగాపురం కిషన్ రెడ్డిని అధిక శాతం మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ (మహంకాళి) మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభ సక్సెస్‌కు ఏర్పాట్లు

### మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రానికి రానున్న ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కాం గ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెం ట్లోని నర్సాపూర్ నియోజక వర్గం లో జరిగే రాహుల్ బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వ్యూహ రచన చేశారు. మెదక్ జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ అని గెలిపించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా నర్సాపూర్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టింది ఎందుకుగాను రెండు పార్లమెంట్ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభ సక్సెస్ ద్వారా కాంగ్రెస్ అభ్యర్థుల గెలువుకు దోహదమవుతుందన్న విధంగా కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారా యణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ లతో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని అందులో భాగంగానే మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, యూనిట్ల కరెంట్ ఫ్రీ, ఐదు లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంచడం, ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయల గ్యారెంటీ లాంటి పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో 14 పార్లమెంట్ సీట్లు గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.

# తమిళిసైపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు



హైదరాబాద్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసైపై బీఆర్ఎస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన తమిళిసైపై చర్యలు తీసుకోవాలని ఈసీకి ఇచ్చిన ఫిర్యాదులో బీఆర్ఎస్ నేతలు కోరారు. తమిళనాడు నుంచి తమిళిసై బీజేపీ అభ్యర్థిగా మరోసారి లోక్ సభ ఎన్నికల బరిలోకి నిలిచారు. తన వద్ద డబ్బులు లేకపోవడం, ఎన్నికలకు ఖర్చు చేయకపోవడం వల్లే వరుస ఎన్నికల్లో ఓడిపోయాయని కొన్ని రోజుల కిందట తమిళిసై అన్నారు.

తమిళిసై తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డికి మద్దతుగా తమిళిసై ప్రచారం చేశారు. ఈ క్రమంలో బంజారాహిల్స్లో కొందరు ఓటర్లకు అయోధ్య రామ మందిరం ప్రతిమను పంపిణీ చేశారని బీఆర్ఎస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఓటర్లను ఆకర్షించేందుకు, బీజేపీ ఓట్లు అడిగేందుకు తమిళిసై ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చి 16నుంచి దేశంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, దాని ప్రకారం ఓటర్లకు మత సంబంధమైనవి వినియోగించకూడదు. దాని వల్ల ఎన్నికలు పారదర్శకంగా జరగడం లేదని, ప్రలోభాలు, ఓటర్లను ఆకర్షించేందుకు కొన్ని మతపరమైన, ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నారని లేఖలో బీఆర్ఎస్ ఆరోపించింది.

మాజీ గవర్నర్ తమిళిసైని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా నిషేధం విధించాలని ఈసీని బీఆర్ఎస్ కోరింది. అదే విధంగా తమిళిసై ఎవరి తరవునైతే ప్రచారం చేశారో ఆ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలని అడిగారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం సెక్షన్ 123(3) కింద ఏ నేత, అభ్యర్థిగానీ ఓటర్లను కులం, మతం, జాతి ఆధారంగా ఓటర్లను ఓట్లు అడగటం గానీ, మతాలకు సంబంధించినవి పంచి పెట్టడం గానీ చేయకూడదు అని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.




# అమలాపురం ఆదుకునేదెవరిని?



### అమలాపురం పార్లమెంటులో

## కూటమిదే మెజార్టీ



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒక అమలాపురం పార్లమెంటు నియోజకవర్గంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా టీడీపీ పోటీచేస్తోంది. అభ్యర్థిగా జీఎంసీ బాలయోగి తనయుడు గంటి హరీష్ బాలయోగి, వైసీపీ అభ్యర్థిగా రాజోలు సిట్టింగ్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ నుంచి జంగా గౌతమ్ పోటీచేస్తున్నారు. ఇక్కడ కూటమి అభ్యర్థి దాదాపు లక్ష ఓట్లకు పైబడి మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయి.. అమలాపురం పార్లమెంటు పరిధిలో బాలయోగి చేసిన అభివృద్ధి, ఆయన తనయుడుగా అందరికి అభిమానం ఉండడం కూటమి అభ్యర్థి హరీష్కు బాగా కలిసొచ్చే అంశం.. ఇక రాపాక పట్లా చాలా వ్యతిరేకత ఉంది.. దీంతో హరీష్ బాలయోగి గెలుపు సునాయాసం కాబోతుంది..

### అయినాబత్తులదే అమలాపురం



అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్, కూటమి నుంచి టీడీపీ అభ్యర్థిగా అయితాబత్తుల ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ నుంచి అయితాబత్తుల సుభాషిణి పోటీచేస్తున్నారు.. ఈ పోటీలో కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు సుమారు 10 వేల ఓట్లు మెజార్టీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



### రాజోలుకు రాజు గొల్లపల్లి?



రాజోలు నియోజకవర్గంలో వైసీపీ నుంచి గొల్లపల్లి సూర్యారావు, జనసేన కూటమి నుంచి దేవ వరప్రసాదరావులు తలపడుతుండగా గొల్లపల్లి సూర్యారావు గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి..



### జనసేనకు గన్నవరం జై



పి.గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా విప్పర్తి వేణుగోపాలరావు, జనసూన పార్టీ కూటమి అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణలు తలపడుతున్నారు. మొదట్లో వైసీపీ పట్లా సానుకూల పరిస్థితి ఉండగా తాజాగా జనసేన వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు...



### కొత్తపేటలో బండారు పాగా



కొత్తపేట నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఇక్కడ వైసీపీ నుంచి చిర్ల జగ్గిరెడ్డి, టీడీపీ కూటమి నుంచి బండారు సత్యానందరావు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సత్యానందరావు సోదరుడు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావులు ఇద్దరూ కలిసిపోవడం ఇందుకు కారణం.



### రామచంద్రాపురంలో పిల్లికే ఛాన్స్




రామచంద్రపురం నియోజకవర్గంలో కూడా వైసీపీ పట్లా సానుకూల పరిస్థితి కనిపిస్తోంది. వైసీపీ అభ్యర్థి రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాశరావు తలపడుతుండగా టీడీపీ కూటమి నుంచి వాసంశెట్టి సుభాష్ తలపడుతున్నారు. ఇక్కడ ప్రజలు స్థానికుడైన పిల్లి సూర్యప్రకాశరావుకే పట్టం కట్టే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది.

### ముమ్మిడి వరం బాసట చాట్లకేనా?




ముమ్మిడివరం నియోజకవర్గంలో టీడీపీ కూటమి నుంచి దాట్ల సుబ్బరాజు, వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తలపడుతున్నారు. ఇక్కడ పోటీ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. విజయావకాశాలు ఎక్కువగా కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజుకే ఉన్నట్లు తెలుస్తోంది.

### మండపేట వేగుళ్ల పరం?




మండపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు బరిలోఉండగాటీడీపీ నుంచి వరుసగా మూడు సార్లు పోటీచేసి గెలిచిన వేగుళ్ల జోగేశ్వరరావు నాలుగోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.. అయితే ఇక్కడ కూడా ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థిగా ఉన్న వేగుళ్ల జోగేశ్వరరావు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.

## సెల్ఫీ కోసం వచ్చిన అభిమాని మెడ పట్టుకుని ఈడ్చిన స్టార్ క్రికెటర్..



బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ మరోసారి ఓ అభిమానిపట్ల అనుచితంగా ప్రవర్తించి వార్తల్లో నిలిచారు. ఇప్పటికే పలుమార్లు అభిమానులపై చేయిచేసుకున్న షకీబ్.. ఈసారి ఏకంగా ఓ వ్యక్తి మెడ పట్టుకుని గెంటేస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. షకీబ్ ఢాకా ప్రీమియర్ లీగ్లో షేక్ జమాల్ ధన్మోండి క్లబ్కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అయితే, ఈ లీగ్ లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచ్ లో టాస్ వేసే ముందు ఓ అభిమాని పరిగెత్తుకుంటూ సెల్ఫీ కోసం షకీబ్ దగ్గరకు వచ్చాడు. కానీ, షకీబ్ అభిమానితో కుదరదని నిరాకరించాడు. అయితే అభిమాని పలుమార్లు అలాగే సెల్ఫీ కోసం ప్రయత్నించడంతో కోపం తెచ్చుకున్న షకీబ్ అతని మెడ పట్టుకుని ఈడ్చాడు. దీంతో షకీబ్ తీరు పట్ల క్రికెట్ అభిమానులు, నెటిజన్లు కన్నెర్ర చేస్తున్నారు.

కాగా, 37 ఏళ్ల ఈ ఆల్రౌండర్కు కాంట్రవర్సీలు కొత్తేం కాదు. ఫీల్డ్లో అత్యంత కోపిష్టి బంగ్లాదేశ్ ప్లేయర్ ఎవరైనా ఉన్నారంటే ముందుగా గుర్తొచ్చే పేరు షకీబ్దే. ఈ కోపంతో పలుమార్లు వార్తల్లోకి కూడా ఎక్కాడు. దేశవాళీ లీగ్లో అంపైర్లు తీసుకున్న నిర్ణయంపై చిరెత్తుకుపోవడం, స్టంప్లను తన్నేయడం, సెల్ఫీలంటూ వచ్చిన అభిమానులను తరిమేయడం వంటి విషయాలతో తరచూ వార్తల్లో నిలుస్తుంటాడు.

ఇక ఈ ఆల్ రౌండర్ బంగ్లాదేశ్ జాతీయ జట్టు తరఫున చాలా కాలంగా క్రికెట్ ఆడుతున్నాడు. 2006 నుండి ఇప్పటి వరకు 67 టెస్టులు, 247 వన్డేలు, 117 టీ20లు ఆడిన షకీబ్ ఆ దేశంలో ఒక లెజెండరీ క్రికెటర్. ప్రస్తుతం టీ20ల్లో బంగ్లాదేశ్కు ఆల్రౌండర్గా అగ్రస్థానంలో ఉన్నాడు.
వన్డేలలో అతను రెండవ ర్యాంక్ ఆల్ రౌండర్.
అలాగే షకీబ్ బంగ్లాదేశ్ తరఫున టెస్టులో మూడవ ర్యాంక్లో కొనసాగుతున్నాడు.

# అంపైర్ తప్పిదమే రాజస్థాన్ కొంపముంచింది



ఐపీఎల్ 2024 సీజన్లో అంపైర్ల ఘోర తప్పిదాలు పునరావృ ఎతమవుతున్నాయి. వారి చెత్త నిర్ణయాల కారణంగా మ్యాచ్ ఫలితాలు తారుమారవుతున్నాయి. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ థర్డ్ అంపైర్ తప్పిదం కారణంగా ఓటమిపాలైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ఈ మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ వివాదాస్పద రీతిలో ఔటయ్యాడు. 222 పరుగుల లక్ష్యచేధనలో హాఫ్ సెంచరీతో దూకుడు కనబర్చిన సంజూ శాంసన్.. థర్డ్ అంపైర్ తప్పిదం కారణంగా కీలక సమయంలో పెవిలియన్ చేరాడు. అతను కొట్టిన ఓ భారీ షాట్ను బౌండరీ లైన్ వద్ద షై హోప్ అందుకున్నాడు. అయితే క్యాచ్ అందుకునే క్రమంలో షై హోప్ కాలు బౌండరీ లైన్కు తాకినట్లు కనిపించింది. ఫీల్డ్ అంపైర్ సమీక్ష కోరగా.. థర్డ్ అంపైర్ రీప్లేలు పరిశీలించి ఔటిచ్చాడు. అయితే టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించుకోకుండా తొందరపాటుతో థర్డ్ అంపైర్ ఈ నిర్ణయం ప్రకటించినట్లు అర్థమైంది. వివిధ కోణాల్లో పరిశీలించి నిర్ణయం తీసుకొని ఉంటే సంజూ శాంసన్ ఔటయ్యేవాడు కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
అంపైర్ల తీరుపై సంజూ శాంసన్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. క్రీజును వీడేందుకు కూడా నిరాకరించాడు. సంజూ శాంసన్ ఔటైన తర్వాత రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ లైనప్ పేక మేడలా కూలింది. చివరకు 20 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే సంజూ శాంసన్ వికెట్ విషయంలో థర్డ్ అంపైర్ సరైన నిర్ణయం తీసుకుంటే రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించేదని క్రికెట్ ఎక్స్పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు.
థర్డ్ అంపైర్ తీరును జహీర్ ఖాన్, నవ్ జ్యోత్ సింగ్ తప్పుబట్టారు. టెక్నాలజీని ఉపయోగించి నిర్ణయాన్ని ప్రకటించాల్సిందన్నారు. జహీర్ ఖాన్ మాట్లాడుతూ..'థర్డ్ అంపైర్ నిర్ణయం రాజస్థాన్ రాయల్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఢిల్లీ క్యాపిటల్స్కు అనుకూలంగా మార్చింది. టీవీ అంపైర్ తన నిర్ణయాన్ని ప్రకటించే ముందు కాస్త సమయం తీసుకొని మరిన్ని యాంగిల్స్లో రీప్లేలను పరిశీలించాల్సింది. క్యాచ్ అందుకునే క్రమంలో ఫీల్డర్ బౌండరీ లైన్కు తాకినట్లు కనిపిస్తోంది.'అని జహీర్ ఖాన్ చెప్పుకొచ్చాడు.నవ్జ్యోత్ సింగ్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'సంజూ శాంసన్ వికెట్తో మ్యాచ్ ఫలితమే మారిపోయింది. ఈ వికెట్ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కానీ రీప్లేలను వివిధ కోణాల్లో పరిశీలిస్తే ఫీల్డర్ బౌండరీ లైన్కు తాకినట్లు కనిపిస్తోంది. టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించుకోకపోతే.. దానిన్ని వాడడమే దండుగ'అని నవ్జ్యోత్ సింగ్ అన్నాడు.

# కేకేఆర్లోకి రోహిత్ శర్మ?



ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆ జట్టును వీడుతాడని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ అన్నాడు. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్లో అతను ముంబై ఇండియన్స్కు ఆడడని అభిప్రాయపడ్డాడు. ఇక రోహిత్ శర్మ కోల్కతా నైట్రైడర్స్ తరఫున ఆడితే తనకు చూడాలని ఉందని తెలిపాడు.
గౌతమ్ గంభీర్ మెంటార్గా.. రోహిత్ శర్మ ఓపెనర్గా.. శ్రేయస్ అయ్యర్ సారథిగా ఉంటే కేకేఆర్ బ్యాటింగ్ చాలా బలంగా ఉంటుందని, ఈడెన్ గార్డెన్స్లో పరుగుల వరద పారుతుందని చెప్పాడు. ప్రస్తుతం వసీం అక్రమ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.
ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్ తమ కొత్త సారథిగా హార్దిక్ పాండ్యాను నియమించింది. ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను పక్కనపెట్టి హార్దిక్కు జట్టు పగ్గాలు అందజేసింది. ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా దుమారమే రేగింది. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ ఆట కంటే ఈ కెప్టెన్సీ వ్యవహారమే హాట్ టాపిక్గా మారింది.
టీమ్ భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్ వివరణ ఇచ్చినా.. రోహిత్ శర్మ అభిమానుల నిరసనలు ఆగలేదు. హార్దిక్ పాండ్యాను ఓ శత్రువులా చూస్తూ ట్రోల్ చేశారు. జట్టులోని ఆటగాళ్లు కూడా రెండు గ్రూప్లుగా విడిపోయినట్లు కనిపించింది. దాంతో ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరకుండానే అందరి కన్నా ముందే ఇంటిదారిపట్టింది.
ఈ క్రమంలోనే అప్కమింగ్ సీజన్కు రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్కు ఆడడనే చర్చ మొదలైంది. పైగా వచ్చే ఏడాది మెగా వేలం జరగనుంది. ప్రతీ ఫ్రాంచైజీ నలుగురి కంటే ఎక్కువ ఆటగాళ్లను తీసుకునే అవకాశం లేదు. దాంతో ముంబై ఇండియన్స్ను రోహిత్ శర్మ వీడుతాడనే చర్చ జోరుగా సాగుతోంది.
ఓ ఇంటర్వ్యూలో ముంబై ఇండియన్స్ తర్వాత తాను ఆడాలనుకునే జట్టు కేకేఆర్ అని రోహిత్ శర్మ తెలిపాడు.
దాంతో రోహిత్ కేకేఆర్ జట్టులోకి వెళ్తాడనే ప్రచారం జోరందుకుంది. తాజాగా రోహిత్ శర్మ గురించి ఓ చానెల్తో మాట్లాడిన వసీం అక్రమ్.. అతను కేకేఆర్ జట్టు తరఫు ఆడితే చూడాలని ఉందని చెప్పాడు.'వచ్చే సీజన్లో రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్కు గుడ్ బై చెబుతాడని అనిపిస్తోంది. అతను కేకేఆర్ తరఫున ఆడితే చూడాలనుంది. రోహిత్ ఓపెనర్గా.. గౌతమ్ గంభీర్ మెంటార్గా.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్గా ఊహించుకుంటేనే కేకేఆర్ బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగినట్లు అనిపిస్తోంది.
ఈడెన్ గార్డెన్స్లో వారికి తిరుగుండదు.
రోహిత్ శర్మ ఏ వికెట్పైన అయినా ఆడగలడు. అతను ఓ గొప్ప ప్లేయర్. రోహిత్ను కేకేఆర్ జెర్సీలో చూడాలని ఉంది.'అని వసీం అక్రమ్ చెప్పుకొచ్చాడు.

## ఈ ఐదుగురు ప్లేయర్లు ఐపీఎల్లో స్టార్స్..

# జీతం రూ.10 కోట్లపైనే.. అయినా ప్రపంచ కప్లో దక్కని చోటు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో స్టార్ ప్లేయర్లుగా ఉన్న ఐదుగురు భారత ఆటగాళ్లు ఈసారి టీ20 ప్రపంచకప్లో చోటు దక్కించుకోలేకపోవడం చర్చనీయాంశంగా మారింది. వారి జీతం కూడా రూ.10 కోట్లకు పైగానే ఉండడం గమనార్హం. ఇలా స్టార్ ఆటగాళ్లుగా ఉంటూ, ఐపీఎల్లో భారీ మొత్తం ఆర్జిస్తూ టీ20 వరల్డ్కప్లో చోటు సంపాదించలేకపోయిన ఆ ఐదుగురు ఆటగాళ్ల వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.
ఆ ఐదుగురు ఆటగాళ్లు.. కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, దీపక్ చాహర్, హర్షల్ పటేల్, శ్రేయస్ అయ్యర్. వీరందరీ ఐపీఎల్ శాలరీ రూ. 10 కోట్లకు పైనే. అయినా ఈసారి పొట్టి ప్రపంచకప్కు దూరమయ్యారు.
కేఎల్ రాహుల్: ఐపీఎల్లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) కి ఆడుతున్నాడు. పైగా ఆ జట్టుకు సారథి కూడా. దీంతో లక్నో ఫ్రాంచైజీ రాహుల్కు భారీగానే చెల్లిస్తోంది. ఎల్ఎస్జీ నుంచి అతడు రూ.17 కోట్లు తీసుకుంటున్నాడు. ఇక ఈ స్టార్ ప్లేయర్ 2022 టీ20 వరల్డ్ కప్లో టీమిండియా వైస్ కెప్టెన్గా ఉన్నాడు. కానీ, ఈ ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.
శ్రేయస్ అయ్యర్: కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్ కూడా ఫ్రాంఛైజీ నుంచి భారీగానే అందుకుంటున్నాడు. అతనికి కోల్కతా యాజమాన్యం ఏకంగా రూ.12.25 కోట్ల శాలరీ చెల్లిస్తుంది. 2021, 2022 టీ20 వరల్డ్ కప్లలో రిజర్వ్ స్క్వాడ్లో చోటు దక్కించుకున్న శ్రేయస్కు ఈసారి ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. గతేడాది స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్ కూడా ఆడాడు.




ఇషాన్ కిషన్: ఐపీఎల్లో ముంబయి ఇండియన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ లెఫ్ట్యాండర్ బ్యాటర్, వికెట్ కీపర్కు కూడా జీతం భారీగానే అందుతోంది. ఎంఐ ఫ్రాంచైజీ నుంచి జీతం రూపంలో ఏకంగా రూ.15.25 కోట్లు అందుకుంటున్నాడు. ఈ స్టార్ ప్లేయర్ టీమిండియా తరఫున 2021 టీ20 వరల్డ్కప్ ఆడాడు. గత సంవత్సరం ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ జట్టులోనూ సభ్యుడు. కానీ, 2024 టీ20 వరల్డ్కప్లో మాత్రం సెలక్టర్లు కిషన్ను పరిగణనలోకి తీసుకోలేదు.
హర్షల్ పటేల్: ఈ స్టార్ పేసర్ను గతేడాది దుబాయి వేదికగా జరిగిన మినీ వేలంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం రూ.11.75 కోట్లకు దక్కించుకుంది. హర్షల్ పటేల్ భారత్ తరఫున టీ20ల్లో ప్రాతినిధ్యం వహించాడు. అంతెందుకు, 2022లో జరిగిన టీ20 ప్రపంచకప్లో కూడా ఆడాడు. అయితే, మధ్యలో ఫామ్లేమికి తోడు గాయాల కారణంగా జట్టుకు దూరమయ్యాడు. దాంతో ఈసారి వరల్డ్కప్లో స్థానంలో కోల్పోయాడు.
దీపక్ చాహర్: ఐపీఎల్ 2024 మినీ వేలానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) దీపక్ చాహర్ను రూ.14 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఆ జట్టులో అధిక జీతం పొందుతున్న వారిలో ఈ స్టార్ మీడియం పేసర్ కూడా ఒకడు. నిలకడలేని బౌలింగ్, ధారాళంగా పరుగులు సమర్పించుకోవడం వంటి కారణాలతో గత కొంతకాలంగా టీమిండియాకు దూరమయ్యాడు. దాంతో ఈ పొట్టి ప్రపంచకప్లో కూడా చోటు దక్కలేదు.
భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.
రిజర్వ్ ఆటగాళ్లు: శుభమాన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.
ఇక జూన్ 2 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్లో ఈ టోర్నీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈసారి 20 జట్లు పాల్గొంటున్న ఈ పొట్టి ప్రపంచకప్లో మొత్తం 55 మ్యాచులు జరగనున్నాయి. టీమిండియా తన తొలి మ్యాచ్ను జూన్ 5న ఐర్లాండ్తో ఆడనుంది. ఆ తర్వాత జూన్ 9న దాయాది పాకిస్థాన్తో, జూన్ 12న అమెరికాతో, 15న కెనడాతో భారత్ తలపడనుంది.

## ఇంకో మూడు సిక్సులు పడితే..!!



ఐపీఎల్ 2024లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్ మరో కీలక మ్యాచ్ ఆడబోతోంది. తన సమవుజ్జీగా ఉంటోన్న లక్నో సూపర్ జెయింట్స్తో తలపడనుంది. తన హోమ్ గ్రౌండ్.. ఉప్పల్ స్టేడియం దీనికి వేదిక. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఈ మ్యాచ్ గెలిచి తీరాల్సిన అవసరం ఉంది సన్రైజర్స్కు. ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలనుకుంటే మాత్రం గెలవక తప్పదు. ఈ మ్యాచ్ గెలిస్తే నాకౌట్స్కు మరింత చేరువ అవుతుంది. 14 పాయింట్లతో టోర్నమెంట్లో ముందడుగు వేయగలుగుతుంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్లల్లో ఆరింట్లో నెగ్గింది. 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సన్రైజర్స్ కాకుండా మరో మూడు జట్లు- చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ కేపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఖాతాల్లో కూడా 12 పాయింట్లు ఉన్నాయి. నేడు జరిగే మ్యాచ్లో గెలవగలిగితే ఈ మూడు జట్ల నుంచి ఎలాంటి ఇబ్బందులు, ఈక్వేషన్లు, నెట్ రనట్ లెక్కలతో సంబంధం లేకుండా తన ప్లేఆఫ్స్ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది. ఈ మ్యాచ్ ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. మన హైదరాబాద్ గడ్డపై ఈ ఐపీఎల్ 2024 సీజన్లో 1,000 సిక్సులు మార్కును దాటడాన్ని ఎంజాయ్ చెయ్యొచ్చు. ఇప్పటివరకు ఈ సీజన్లో 56 మ్యాచ్లల్లో 997 సిక్సర్లు రికార్డయ్యాయి. ఇంకో మూడు సిక్సులు పడితే.. 1,000 మార్కును అందుకుంటుంది. 2023 ఐపీఎల్ సీజన్ మొత్తం మీద 1,124 సిక్సర్లు నమోదయ్యాయి. ఈ సీజన్లో 56 మ్యాచ్లల్లోనే ఈ సంఖ్య 997గా నమోదైంది. ఇంకా 15 మ్యాచ్లు మిగిలే ఉన్నాయి. ఈ సీజన్ మొత్తం ముగిసే సరికి 1,124 రికార్డు చెరిగిపోతుందనడంలో సందేహాలు అక్కర్లేదు. ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ల జాబితాలో కోల్కత నైట్ రైడర్స్ ఓపెనర్ సునీల్ నరైన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతను కొట్టిన సిక్సర్ల సంఖ్య 32. సన్రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ది రెండో స్థానం. అతని పేరు మీద 31 సిక్సులు రికార్డయ్యాయి. ఈ సాయంత్రం నాటి మ్యాచ్తో అతను టాప్లోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. అభిషేక్ శర్మ- 29, రియాన్ పరాగ్- 28, రిషభ్ పంత్- 27, శివం దుబే- 26, జేక్ ఫ్రేజర్ మెక్గుర్క్- 26, విరాట్ కోహ్లీ- 24, సంజు శాంసన్- 23, ఫిల్ సాల్ట్- 23 సిక్సర్లతో ఈ జాబితాలో టాప్ 10లో ఉన్నారు.

## పాట్ కమ్మిన్స్కు వ్యక్తిగతంగా ప్రిస్టేజియస్..!!



ఐపీఎల్ 2024లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్ మరో కీలక మ్యాచ్ ఆడబోతోంది. తన సమవుజ్జీగా ఉంటోన్న లక్నో సూపర్ జెయింట్స్తో తలపడనుంది. తన హోమ్ గ్రౌండ్.. ఉప్పల్ స్టేడియం దీనికి వేదిక. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఈ మ్యాచ్ గెలిచి తీరాల్సిన అవసరం ఉంది సన్రైజర్స్కు. ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలనుకుంటే మాత్రం గెలవక తప్పదు. ఈ మ్యాచ్ గెలిస్తే నాకౌట్స్కు మరింత చేరువ అవుతుంది. 14 పాయింట్లతో టోర్నమెంట్లో ముందడుగు వేయగలుగుతుంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్లల్లో ఆరింట్లో నెగ్గింది. 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సన్రైజర్స్ కాకుండా మరో మూడు జట్లు- చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ కేపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఖాతాల్లో కూడా 12 పాయింట్లు ఉన్నాయి. నేడు జరిగే మ్యాచ్లో గెలవగలిగితే ఈ మూడు జట్ల నుంచి ఎలాంటి ఇబ్బందులు, ఈక్వేషన్లు, నెట్ రనట్ లెక్కలతో సంబంధం లేకుండా తన ప్లేఆఫ్స్ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది. అటు టీమ్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్కు వ్యక్తిగతంగా ఈ మ్యాచ్ ప్రతిష్ఠాత్మకంగా మారింది. నేడు అతని బర్త్డే. 31వ పుట్టినరోజును జరుపుకొంటోన్నాడీ ఆస్ట్రేలియన్ స్టార్ పేసర్. బర్త్డే నాడు ఆడే గేమ్ ఓడిపోవాలని ఎవరూ కోరుకోరు.. అది కూడా ప్లేఆఫ్స్ ముగింట్లో ఉన్న సమయంలో. గత ఏడాది ఐసీసీ వరల్డ్ కప్ 2023ను తన దేశానికి అందించాడు పాట్ కమ్మిన్స్. అంతకుముందు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్నూ అతని సారథ్యంలోనే గెలుచుకుంది ఆసీస్. 2023లో క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డునూ అందుకున్నాడు. దాని తరువాత అతని కేప్టెన్సీలో జరిగే ది బెస్ట్.. ఐపీఎల్. ఇప్పుడు దీని టైటిల్ వేటలో పడ్డాడు. 20 కోట్ల రూపాయలను అతనిపై ఇన్వెస్ట్ చేసింది సన్రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్. అదీ ఒకరకంగా కమ్మిన్స్కు బర్త్డే గిఫ్ట్ లాంటిదే. ఏ రకంగా చూసినా కమ్మిన్స్కు ఇది ప్రతిష్ఠాత్మకంగా మారిన నేపథ్యంలో జట్టును ఎలా విజయ తీరాలకు చేర్చుతాడనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రాక్టీస్ సందర్భంగా అభిమానికి తగిలిన బంతి..

## డారిల్ మిచెల్ చేసిన పనిపై నెటిజన్ల హర్షం..!



పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) తో ధర్మశాల స్టేడియంలో జరిగిన మ్యాచుకు ముందు ప్రాక్టీస్ సందర్భంగా సీఎస్కే ఆటగాడు డారిల్ మిచెల్ కొట్టిన షాట్ ప్రమాదవశాత్తు స్టాండ్స్లో ఉన్న అభిమానికి తగిలింది. ఆ సమయంలో తన ఐఫోన్తో ఆ అభిమాని వీడియో తీస్తున్నాడు. అదే సమయంలో మిచెల్ ఆడిన షాట్ నేరుగా వెళ్లి అతనికి తాకింది. దాంతో అభిమాని ఐఫోన్ కింద పడిపోయి పగిలిపోయింది. ఇది గమనించిన మిచెల్ అతనికి క్షమాపణలు చెప్పాడు. అంతేకాకుండా తన చేతి గ్లౌజును అభిమానికి గిఫ్ట్గా అందించాడు. ఈ ఘటన తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు మిచెల్ చేసిన పనిపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# ఆర్య 20 ఏళ్ల వేడుక

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం ఆర్య. సుకుమార్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. 2004 మే 7న ఈ మూవీ రిలీజైంది. ఈ బ్లాక్ బస్టర్ సినిమా విడుదలై 20 ఏళ్లు అయ్యింది. ఈ స్పెషల్ మూమెంట్స్ను ఇప్పుడు చిత్ర యూనిట్ ఘనంగా సెలబ్రేట్ చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ సుకుమార్, నిర్మాత దిల్ రాజు, మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, శివ బాలాజీ, సుబ్బరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా... అల్లు అర్జున్ మాట్లాడుతూ ఆర్య ఈ ఏడాదికి 20 ఏళ్లు అవుతుందని రాజుగారు అన్నారు. అప్పుడు కచ్చితంగా సెలబ్రేట్ చేస్తామని నేను అన్నాను. ఆర్య సినిమా గురించి చెప్పాలంటే.. నా జీవితంలో అతి పెద్ద మరచిపోలేని క్షణం.. అది నా జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెబుతాను. నేను ఆల్ రెడీ సినిమాను రెండు సార్లు చూశాను. నాకు సినిమా నచ్చింది. అయినా వస్తానని ప్రసాద్ ల్యాబ్ కి వెళ్లాను. అక్కడ సుకుమార్ గారు నన్ను కలిశారు. కథ చెబుతానన్నారు..చెప్పారు. నాకు మైండ్ బ్లోయింగ్ గా కథ నచ్చింది. ఇడియట్ సినిమాలాంటి సినిమా చేయాలని కోరిక ఉండేది. సుకుమార్ గారు నాకు ఆర్య కథ చెబుతుంటే.. ఇదే నా ఇడియట్ సినిమా అనిపించింది. అందరం కొత్తవాళ్లం. చాలా స్ట్రగుల్స్ పడ్డాం. కథ చాలా బావుందని గట్టి నమ్మక ముండేది. ఈ సినిమాకు పని చేసిన అందరూ డైరెక్టర్స్ అయ్యారు. అందరం ఈ సినిమాకు కలిశామని కాదు.. తెలుగు సినిమా ఇండస్ట్రీకి టర్నింగ్ పాయింట్ ఇచ్చిన విషయం. తెలుగు సినిమా ఇలా కాదు.. ఇలా కూడా ఉంటుందని చెప్పిన సినిమా ఆర్య. తొలి రోజున సినిమా 40 శాతం ఓపెనింగ్ మాత్రమే



వచ్చింది. పది వారాల సినిమా అని టాక్ వచ్చింది. నేను, సుకుమార్ కాస్త డల్ అయ్యాం. చిరంజీవిగారి చేతుల మీదుగా 125 డేస్ షీల్డ్ తీసుకున్నాను. నా లైఫ్ జీరోతో స్టార్ట్ అయ్యింది. గంగోత్రి హిట్ అయినా నేను -100కి వెళ్లిపోయాను. అయితే ఆర్య సినిమాతో +100కి చేరిపోయాను. తర్వాత నా లైఫ్ లో ఎంత వచ్చినా అది అడిషన్ మాత్రమే. రాజుగారు ఈ సినిమాకు డబ్బులు పెట్టి రిస్క్ చేసి మా అందరికీ లైఫ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు థాంక్స్ చెబుతున్నాను. రాజుగారు లేకపోతే ఆర్య సినిమా ఉండేది కాదు. నలబై ఏళ్ల తర్వాత కూడా నేను వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు నా లైఫ్ ను చేంజ్ చేసిన వ్యక్తి ఎవరంటే మరో ఆలోచన లేకుండా సుకుమార్ గారనే చెబుతాను. ఆయన వల్ల నా లైఫ్ మారిపోయింది. ట్రెయిన్ లాంటి వ్యక్తిని, ఎలా వెళ్లాలో తెలియదు.. ఆర్య చేసిన 20 ఏళ్లకు, ఆ సినిమాకు పని చేసిన సుకుమార్ గారు వన్ ఆఫ్ ది మోస్ట్ వాంటెడ్ ఇండియన్ డైరెక్టర్ అయ్యారు. దిల్ రాజు గొప్ప సినిమాలను తీస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ బ్యాక్ టు బ్యాక్ టు ఆల్బమ్స్‌తో ఎంటైర్ ఇండియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. రత్నవేలుగారు ఇండియాలో బిగ్గెస్ట్ మూవీస్ చేస్తున్నారు.

# విజయ్ దేవరకొండకు జన్మదిన శుభాకాంక్షలు



ఒకప్పుడు తన సినిమాను రిలీజ్ చేసేందుకు సపోర్ట్ కోసం వెతుకుతూ ఇబ్బందులు పడిన యంగ్ హీరో విజయ్ దేవరకొండ.. ఇవాళ తన సినిమాలను గ్రాండ్‌గా పాన్ ఇండియా రిలీజ్‌కు తీసుకొస్తున్నాడు. తెలుగుతో పాటు భాషలకు అతీతంగా తమిళ, కన్నడ, మలయాళ, హిందీ ప్రేక్షకుల్ని మెప్పిస్తూ వారి అభిమానం పొందుతున్నాడు. విజయ్ సాగిస్తున్న ఈ జర్నీ యంగ్ టాలెంట్ ను ఇన్స్ పైర్ చేస్తోంది. ఇండస్ట్రీలోకి రావాలనుకున్న కొత్త వాళ్లు తమకూ విజయ్ దేవరకొండ లాంటి ఒక మంచి కెరీర్ ఉంటుందనే హోప్స్ పెట్టుకుంటున్నారు. తన సక్సెస్ తో చాలా మందికి రోల్ మోడల్ అయ్యాడు విజయ్. ఇవాళ విజయ్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా ఆయన జర్నీ చూస్తే.. టాక్సీవాలా విజయ్ కు మరో సూపర్ హిట్ ఇస్తే..గీత గోవిందం ఆయన కెరీర్ లో ఫస్ట్ హండ్రెడ్ క్రోర్ మూవీగా నిలిచింది. హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన గీత గోవిందం విజయ్ కెరీర్ లో మరో స్పెషల్ మూవీగా నిలిచింది. ఖుషి, ఫ్యామిలీ స్టార్ సినిమాలు విజయ్ దేవరకొండను సకుటుంబ ప్రేక్షకుల దగ్గరకు మరింతగా చేర్చాయి. సినిమా మీద ప్యాషన్, నటన మీద ప్రేమ, హీరోగా విజయ్ చూపించే డెడికేషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. స్టార్ గా ఎదగడమే కాదు సొసైటీ పట్ల తన బాధ్యతను ఎప్పుడూ మర్చిపోలేదు విజయ్ దేవరకొండ. కరోనా టైమ్ లో దేవరకొండ ఫౌండేషన్ ద్వారా మిడిల్ క్లాస్ ఫండ్ ఏర్పాటు చేసి, పేద మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, ఇతర సహాయం అందించాడు. యువతకు ఉపాధి కోసం ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ చేశాడు. దేవరశాంట పేరుతో ఏటా తన ఫ్యాన్స్ లో కొందరిని టూర్స్ పంపిస్తుంటాడు. తన పుట్టిన రోజున నగరంలోని వివిధ ప్రాంతాలలో ఐస్ క్రీం ట్రక్స్ ఏర్పాటు చేయిస్తారు విజయ్. ఖుషి సినిమా టైమ్ లో ప్రేక్షకుల్లో వందమందిని సెలెక్ట్ చేసి వారి కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున కోటి రూపాయల సాయం అందించాడు. ఇలా మంచి మనసున్న స్టార్ హీరోగా విజయ్ దేవరకొండ పేరు తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ లో సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తున్న వీడీ 12 సినిమా విశాఖలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సెట్ లోనే విజయ్ తన బర్త్ డే సెలబ్రేట్ చేసుకోనున్నారు. క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

# వృషభ ట్రైలర్ లిరికల్ సాంగ్

వీకే మూవీస్ శ్రీ జె పి ప్రొడక్షన్స్ పతాకాలపై జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా ఉమా శంకర్ రెడ్డి నిర్మాతగా, మల్లికా రెడ్డి కో-ప్రొడ్యూసర్ గా, అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం వృషభ. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ కార్యక్రమం దివంగత నటుడు జయప్రకాష్ రెడ్డిగారి జయంతి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సీనియర్ దర్శకుడు వి.సముద్ర మాట్లాడుతూ...'ట్రైలర్ తో పాటు ఒక పాట విన్నాం చాలా బాగున్నాయి. హీరో, హీరోయిన్స్ చాలా నేచరల్‌గా ఉన్నారు. దర్శకుడికి ఈ చిత్రం మంచి పేరు తేవాలని కోరుకుంటూ నిర్మాతకు శుభాకాంక్షలు అన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ...'ట్రైలర్ చూడగానే ఇది డిఫరెంట్ సబ్జెక్ట్ అనిపించింది. విన్న పాట కూడా చాలా బావుంది. సంగీతం, సాహిత్యం, సినిమాటోగ్రఫీ ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. జయప్రకాశ్ రెడ్డిగారి కూతురు నిర్మాతగా చేయడం సంతోషం. ఈ చిత్రం దర్శక నిర్మాతలకు నా శుభాకాంక్షలు' అన్నారు. శబరి నిర్మాత మహేంద్ర మాట్లాడుతూ..'నిర్మాతలు ఒక ప్యాషన్ తో ఈ సినిమా చేశారు. ట్రైలర్ , సాంగ్ చాలా బావుంది' అన్నారు. చిత్ర నిర్మాత ఉమా శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. 'నాలుగేళ్ల పాటు ఈ స్టోరి రాసుకున్నాం. ఎన్నో రాతలు ఈ సినిమా కోసం శ్రమించాం. 85 శాతం సినిమా పూర్తయంది. దర్శకుడు ఎక్కడా రాజీ పడకుండా సినిమా చేశారు. టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా కోసం ఎందాకైనా వెళ్తే వ్యక్తి మా హీరో. అలాగే మా హీరోయిన్ కూడా ఎంతో కష్టపడ్డారు. మ్యూజిక్ డైరక్టర్ ఎమ్ ఎల్ రాజా అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చారు. త్వరలో సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు వెల్లడిస్తాం' అన్నారు.



# మాయవన్ సందీప్ కిషన్ పవర్ ప్యాక్డ్ ఫస్ట్ లుక్



హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ వారి కాంబినేషన్లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్ట్జడ్ తర్వాత సెకండ్ పార్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. 'మాయవన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ సీక్వెల్ ను ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై రాంబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. సందీప్ కిషన్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ పవర్ ప్యాక్డ్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. సందీప్ కిషన్ ఒక పిడికిలిని బిగించి మరో చేతిలో సూపర్ పవర్ వెపన్ తో ఇంటెన్స్ గా చూస్తున్న ఫస్ట్ లుక్ మైండ్ బ్లోయింగ్‌గా వుంది. ఈ ఎక్సయిటింగ్ ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. టాప్-క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్ హై బడ్జెట్తో రూపొందనున్న ఈ చిత్రం, సూపర్విలన్తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా వుండబోతుంది. ఈ చిత్రానికి కార్తీక్ తిల్లై కవిన్ రాజ్ డీవోపీలు గా పని చేస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

# 31న భజే వాయు వేగం



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న భజే వాయు వేగం సినిమా రిలీజ్ డేట్ ను ఈరోజు అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. భజే వాయు వేగం సినిమాకు ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా భజే వాయు వేగం సినిమా రూపొందింది. టీజర్, లిరికల్ సాంగ్ తో ఇప్పటికే ఆడియెన్స్ లో భజే వాయు వేగం సినిమా ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. రేపు ఉదయం 9.09 నిమిషాలకు భజే వాయు వేగం సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను రిలీజ్ చేస్తున్నారు.

# స్నేహం, జీవితాలకు సంబంధించిన భావోద్వేగ కథే కృష్ణమ్మ



వెర్సటైల్ హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం కృష్ణమ్మ. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మించారు. ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ సినిమాను మే 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో కృష్ణమ్మ సినిమా గురించి ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సినిమా అందరూ ఓకే అయ్యాక నేను చివర్లో వచ్చాను. శివ గారికి నచ్చి ప్రజెంటర్ అయ్యారు. కాలభైరవ కూడా వచ్చారు. చివర్లో హీరోగా నేను వచ్చాను. డైరెక్టర్ గోపాలకృష్ణ నిర్మాత కృష్ణ గారికి కథ చెప్పి ఒప్పించారు. ఆ కథని కృష్ణ గారు శివ గారికి వినిపిస్తే నచ్చి ప్రజెంటర్‌గా మారారు. విజయవాడ అంటే పాలిటిక్స్, రౌడీయిజం అని చెప్తారు. కానీ అది కాదు అని చెప్పే కథే ఈ కృష్ణమ్మ. ఇది ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల కథ. వాళ్ళ చిన్న జీవితాలు, వాళ్ళకి ఒక మంచి ఫ్యామిలీ ఉండాలి అను కునే ముగ్గురు ఫ్రెండ్స్. కానీ అలాంటి డ్రీమ్ చెడగొడితే వీళ్ళు ఏం చేశారు అనేదే ఉంటుంది. దీంట్లో రౌడీయి జం, పాలిటిక్స్ ఏం ఉండవు. సినిమాలో హీరో చేసే పని నేను చేయాలి, అతన్ని కొట్టాలి అనిపిస్తే ప్రేక్షకులకు సినిమా కనెక్ట్ అయినట్టే. ఈ సినిమా చూస్తుంటే ప్రేక్షకుడు అలాగే కనెక్ట్ అవుతాడు. కథ మెయిన్ లైఫ్ గురించే ఉంటుంది. కాకపోతే సందర్భానికి తగ్గట్టు, హీరో బాధ నుంచి వచ్చే రివెంజ్‌లో యాక్షన్ సీక్వెన్స్ వస్తాయి. అంతే కానీ కావాలని ఫైట్ సీన్స్ పెట్టలేదు ఎక్కడా కూడా. వించిపేట భద్ర అనే క్యారెక్టర్ కోసం, విజయవాడ స్లాంగ్ కోసం, ఆ బాడీ లాంగ్వేజ్ కోసం, కథలో కొన్నేళ్ల తర్వాత 40 ఏళ్ళ వ్యక్తిగా, పొగరు, పగ.. ఇలాంటివి అన్ని చూపించాలి కాబట్టి కొంచెం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు ఇది డిఫరెంట్. ఇక ఇది రియల్ గా జరిగిన కొన్ని సంఘటనల నుంచి తీసుకొని ఫిక్షనల్ గా రాసిన పాత్ర, కథ. సినిమాలో అది చాలా స్ట్రాంగ్ ఎమోషన్ ఉన్న సీన్. రివెంజ్ మర్చిపోతామేమో అని ఒక మొక్క పెంచుకుంటారు సినిమాలో.




# అందాల మానుషి



67వ మిస్ వరల్డ్ 2017 కిరీటంను దక్కించుకున్న హర్యానా బ్యూటీ మానుషి చిల్లర్ భారత్ తరవున ఈ కిరీటం దక్కించుకున్న ఆరవ యువతిగా నిలిచింది. అందంతో పాటు నాలెడ్జ్ ఉన్న బ్యూటీ మానుషి చిల్లర్. నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు ఇప్పటికే పలు సినిమాల్లో నటించింది. సామ్రాట్ పృథ్వీరాజ్ సినిమాలో హీరోయిన్ గా నటించడం ద్వారా బాలీవుడ్ కు పరిచయం అయిన ఈ అమ్మడు ఆ తర్వాత మరికొన్ని సినిమాల్లో నటించింది. కానీ అవేవి కూడా ఈమెకు సక్సెస్ ను తెచ్చి పెట్టలేదు. ఇటీవలే ఈ అమ్మడు తెలుగు లో ఆపరేషన్ వాలంటైన్ సినిమాలో నటించింది. వరుణ్ తేజ్ నటించిన ఆ సినిమా కూడా కమర్షియల్ గా నిరాశ పరిచింది. అయితే మానుషి చిల్లర్ అందానికి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా మరో ఫోటో షూట్ తో ఈ అమ్మడు అదరగొట్టింది. యాష్ కలర్ నెట్టెడ్ డిఫరెంట్ ఔట్ ఫిట్ లో మానుషి చిల్లర్ క్లీవేజ్ షో చేస్తూ థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె చూపుల్లో మత్తు మందు ఏదో ఉంది అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందాల ముద్దుగుమ్మకు కాలం కలిసి రాకపోవడం వల్లే ఇప్పటి వరకు సినిమాల్లో సక్సెస్ దక్కలేదు. ముందు ముందు ఈ అమ్మడు సినిమాలు మరియు వెబ్ సిరీస్ ల్లో స్టార్ గా దూసుకు పోవడం ఖాయం అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# డల్లాస్ లో ఘనంగా సుస్వర మ్యూజిక్ అకాడెమీ 21వ వార్షిక



అమెరికాలోని డల్లాస్ నగరంలో సుస్వర మ్యూజిక్ అకాడెమీని విజయవంతంగా నిర్వహిస్తున్నారు డాక్టర్ మీనాక్షి అనిపిండి. ఈ అకాడెమీ 21వ వార్షికోత్సవం ఆదివారం (మే 5న) ఘనంగా నిర్వహించారు. గ్రాండ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ సంబరాల్లో డల్లాస్ నగరంలోని ప్రముఖులతో సహా పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు అతిథులుగా పాల్గొన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక చైర్మన్ శ్రీ ప్రసాద్ తోటకూర, డల్లాస్ లో ఇండో అమెరికన్ కౌన్సిల్ సభ్యులు శ్రీ గోపాల్ పోనంగి, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కిషోర్ కంచర్ల, శ్రీమతి శారద సింగిరెడ్డి, శ్రీ ప్రకాష్ రావు అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, డైరెక్టర్ వీఎన్ ఆదిత్యతో సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. జసుస్వర మ్యూజిక్ అకాడెమీ 21వ వార్షిక సంబరాల్లో మీనాక్షి అనిపిండి తన శిష్య బృందంతో 7 సిగ్మెంట్లలో దాదాపు 30కి పైగా సంప్రదాయ సంగీత కీర్తనలను ప్రదర్శన ఇచ్చారు. 10 గంటల పాటు నిర్విరామంగా సాగిన ఈ సాంస్కృతిక గాన ప్రదర్శన ప్రేక్షకులందరినీ అలరించింది. ఈ వేదికపై చంద్రబోస్ కు సుస్వర సాహిత్య కళానిధి, ఆర్పీ పట్నాయక్ కు సుస్వర నాదనిధి అనే బిరుదులు అందించారు. కుమారి సంహిత అనిపిండి, శ్రీమతి ప్రత్యూష ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

# కృష్ణ ఫ్రమ్ బృందావనం మ్యూజిక్ సిట్టింగ్స్

లవ్ లీ యంగ్ హీరో ఆది సాయి కుమార్ త్వరలో మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. చుట్టలబ్బాయ్ అంటూ దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మంచి చిత్రాన్ని చేసిన ఆది సాయి కుమార్ మళ్లీ విలేజ్ డ్రామా, ఫ్యామిలీ, లవ్, కామెడీ, ఫీల్ గుడ్ ఎమోషన్ ఇలా అన్ని అంశాలతో ఉన్న సినిమాను చేస్తున్నారు. ఈ మూవీని లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీద తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రమ్ చౌదరి - ఆది సాయి కుమార్ కాంబోలో వస్తున్న ఈ చిత్రానికి కృష్ణ ఫ్రమ్ బృందావనం అనే టైటిల్ను ప్రకటించారు. ప్రస్తుతం ఈ చిత్ర సంగీతం పనులు జరుగుతున్నాయి. మ్యూజిక్ సిట్టింగ్స్ కోసం ఆది సాయి కుమార్, దర్శకుడు వీరభద్రమ్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ గోవా వెళ్లారు. గతంలో ఆది సాయి కుమార్ నటించిన లవ్ లీ, ప్రేమ కావాలి, సుకుమారుడు.. లాంటి సూపర్ హిట్ సినిమాలకు అద్భుతమైన సంగీతం అందించిన అనూప్ రూబెన్స్ ఇప్పుడు ఈ 'కృష్ణ ఫ్రమ్ బృందావనం సినిమాకు మరోసారి అద్భుతమైన సంగీతాన్ని, పాటలను రెడీ చేస్తున్నారు. జూన్ నుంచి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం చిత్ర రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. గతంలో ఆదితో కలిసి క్రేజీ ఫెలో సినిమాలో నటించిన దిగంగన సూర్యవంశీ ఈ చిత్రంలో మళ్ళీ ఆదితో కలిసి అలరించనుంది. ఇక ఈ సినిమాకి శ్యామ్ సినిమాటోగ్రఫీ చేస్తుండగా చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ చేస్తున్నారు.

# ఆయ్ నుంచి హరి పాత్రలో అంకిత్ కొయ్య

ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ 2 పిక్చర్స్ బ్యానర్పై రూపొందుతోన్న చిత్రం ఆయ్. ఎనర్జిటిక్ హీరో నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్టైనర్ను నిర్మిస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ను సరికొత్త పంథాలో చేస్తూ చిత్ర యూనిట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల టైటిల్ రివీల్కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవటమే కాకుండా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ను రాబట్టుకుంది.. అలాగే ఫస్ట్ లుక్కి కూడా మంచి స్పందన వచ్చింది. అలాగే అందరినీ ఆకట్టుకునేలా మెలోడి ఆఫ్ ది సీజన్ అనిపించేలా విడుదల చేసిన సూఫియానా పాట కు మంచి స్పందన వచ్చింది. అదే క్రమంలో తాజాగా సినిమా నుంచి ఓ ఫన్నీ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. సినిమాలో హీరో ఫ్రెండ్గా నటించిన అంకిత్ కొయ్య పాత్రకు సంబంధించిన వీడియోను విడుదల చేశారు. ఇందులో అంకిత్ హరి అనే పాత్రలో నటించారు. ఊర్లోకి డాన్స్ చేయటానికి చాందిన అనే అమ్మాయి వస్తుందని పోలీస్ స్టేషన్ లో ఉన్న హరికి తెలుస్తుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.